TELANGANA SHASANA SABHA
TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 142 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | సోమవారం 28 అక్టోబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-




## షాకింగ్ వీడియోతో దేశంలో
# డిజిటల్ అరెస్ట్ లపై
## ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు!



**ఢిల్లీ / శాసనసభ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈరోజు మన్ కీ బాత్ కార్యక్రమంలో అత్యంత ముఖ్యమైన సైబర్ నేరాల పైన, డిజిటల్ అరెస్ట్ పైన మాట్లాడారు. డిజిటల్ అరెస్ట్ మోసం కింద సైబర్ నేరగాళ్లు తమని తాము పోలీసులుగా,సిబిఐ అధికారులుగా,ఆర్బిఐ అధికారులుగా, నార్కోటిక్స్ అధికారులుగా చిత్రీకరిస్తూ ప్రజలను నమ్మించేలా మాట్లాడుతూ దోపిడీకి పాల్పడుతున్నారని ప్రధాన నరేంద్ర మోడీ పేర్కొన్నారు.

మిగతా »»2లో



ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా సదర్ ఉత్సవం

# హాకీ స్టిక్స్‌తో స్టెప్పులేసిన సీఎం రేవంత్

- హైదరాబాద్‌లో ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా సదర్ సమ్మేళనం
- ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మూసీ అభివృద్ధికి యాదవులు అండగా నిలవాలని విజ్ఞప్తి
- ఈ సందర్భంగా సదర్ స్టెప్పులేసిన సీఎం

**శాసనసభ / హైదరాబాద్ :** యాదవ జాతి నిత్యం అభివృద్ధిని కాంక్షించేదని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూసీ అభివృద్ధికి సైతం యాదవులు అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఇవాళ హైదరాబాద్‌లో ఎన్టీఆర్ స్టేడియంలో సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాను ముఖ్య మంత్రిగా ఉండడానికి ముఖ్య కారణం యాదవ సోదరులు ఇచ్చిన భరోసా

మిగతా »»2లో

## కేటీఆర్‌ను ఎదుర్కోలేక..
## కాంగ్రెస్ ప్రభుత్వం
## చిల్లర రాజకీయాలు చేస్తోంది..



**శాసనసభ / హైదరాబాద్ :** రాజ్ పాకాల సొంతిళ్లు కట్టుకుని గృహ ప్రవేశం చేసుకుంటే.. రేవ్ పార్టీ అంటూ బద్నాం చేయడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు.

మిగతా »»2లో

## అది ఫామ్‌హౌజ్ కాదు..నా బావమరిది ఉండే ఇల్లు..
# అది రేవ్ పార్టీ కాదు..ఫ్యామిలీ దావత్

- ఫ్యామిలీ దావత్‌ను రేవ్ పార్టీ అంటూ ప్రచారం
- దసరా,దీపావళి సందర్భంగా పిలుచుకున్నాడని అని చెప్పారు.
- ఆ ఫ్యామిలీ దావత్‌లో 70 ఏళ్ల తన అత్తమ్మతో పాటు.. చిన్న పిల్లలు ఉన్నారని..



**శాసనసభ / హైదరాబాద్ :** తన బావమరిది ఇంట్లో జరిగిన ఫ్యామిలీ దావత్‌ను రేవ్ పార్టీ అంటూ ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ మధ్యే జన్వాడలో తాను ఒక ఇల్లు కట్టుకున్నాడని.. ఇండ్లల్లోకి వెళ్లినప్పుడు అందర్నీ పిలవలేదని దసరా, దీపావళి సందర్భంగా పిలుచుకున్నాడని అని చెప్పారు. కానీ కొంతమంది దాన్ని రేవ్ పార్టీ అని సోషల్‌మీడియాలో ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. ఆ ఫ్యామిలీ దావత్‌లో 70 ఏళ్ల తన అత్తమ్మతో పాటు.. చిన్న పిల్లలు ఉన్నారని.. దాన్ని రేవ్ పార్టీ అని ఎలా అంటారని ప్రశ్నించారు. అసలు రేవ్ పార్టీ అంటే అర్థం తెలుసా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

2

## మరికొద్ది రోజుల్లో బస్సు యజమానులుగా డ్వాక్రా మహిళలు : భట్టి విక్రమార్క

2లో



**శాసనసభ / హైదరాబాద్ :** మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

## దీపావళి ధమాకా
# నమ్మితే తుస్..
## సైబర్ మోసగాళ్ల నయా మోసాలు

2లో



## భయపడను: బీజేపీ, డీఎంకేపై
## విజయ్ హాట్ కామెంట్స్,
## ఎన్టీఆర్‌ని గుర్తు చేసి..



2

**చెన్నై :** కొత్త రాజకీయ పార్టీతో తమిళనాడు రాజకీయాల్లో ప్రవేశించిన ప్రముఖ సినీనటుడు, దళపతి విజయ్ తన శక్తివంతమైన ప్రసంగంతో ప్రత్యర్థి పార్టీలకు చురకలంటించారు. తనకు రాజకీయ అనుభవం లేకపోవచ్చు కానీ.. తాను పాలిటిక్స్ విషయంలో భయపడటం లేదు అని స్పష్టం చేశారు. విల్లుపురం సమీపంలో నిర్వహించిన తమిళగ వెట్రి కళగం పార్టీ మొదటి మహానాడులో విజయ్ సుదీర్ఘ ప్రసంగం చేశారు. ద్రవిడ జాతీయవాదం,తమిళ జాతీయవాదాన్ని వేరు చేయబోమన్నారు. తమిళనాడు గడ్డకు ఇవి రెండు కళ్ల లాంటివన్నారు.


## ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు..
## ఏపీ టూరిజం
## డెవలప్‌మెంట్ కార్పొరేషన్
## ఎండీగా ఆమ్రపాలి



2

**అమరావతి / శాసనసభ :** తెలంగాణ నుంచి ఇటీవల ఏపీ క్యాడర్‌కు వచ్చిన ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ సీఎస్ నీరభ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# కూల్చివేతలు,
# కూల్చివేశాక వదిలేసే
## వ్యర్థాలపై హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు




- అనుమతులు ఉన్న భవనాలను కూల్చివేయబోమని తెలిపిన హైడ్రా
- తప్పుడు సమాచారంతో అనుమతులు పొంది ఉంటే చర్యలు ఉంటాయని వెల్లడి
- వ్యర్థాలను తొలగించే బాధ్యత బిల్డర్లదేనన్న హైడ్రా కమిషనర్

మిగతా »»2లో

# ఏడు లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్న ఎక్సైజ్ సీఐ



శాసనసభ / హైదరాబాద్ ప్రతినిధి : జన్వాడ ఫాంహౌస్ పై దాడులు జరిగిన అనంతరం రాజ్ పాకాల పరారీలో ఉన్నారని ఎక్సైజ్ పోలీసులు వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా ఫాంహౌస్ లో పార్టీ నిర్వహించారని, 7 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని, అందులో కర్ణాటక మద్యంతో పాటు విదేశీ లిక్కర్ కూడా ఉందని ఎక్సైజ్ సీఐ శ్రీలత తెలిపారు. ఈ కేసులో ఏ1గా ఫాంహౌస్ సూపర్ వైజర్ కార్తీక్, ఏ2గా రాజ్ పాకాల ఉన్నారని వివరించారు. దర్యాప్తు జరుగుతోందని, త్వరలోనే మరికొన్ని విషయాలు వెల్లడవుతాయని తెలిపారు. కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫాంహౌస్ పై గతరాత్రి పోలీసులు దాడులు చేపట్టడం తెలిసిందే.

# భయపడను: బీజేపీ, డీఎంకేపై విజయ్ హాట్ కామెంట్స్, ఎన్టీఆర్‌ని గుర్తు చేసి..

రాజకీయాల్లో పిల్లలమంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారని.. కానీ, అమితమైన ఆత్మవిశ్వాసంతో మనం రాజకీయాలతో ఆడుకునే పిల్లలమని విజయ్ ప్రత్యర్థులకు కౌంటర్ ఇచ్చారు. పెరియార్ ఈవీ రామస్వామి, కె కామరాజ్, బాబాసాహెబ్ అంబేద్కర్, వేలు నాచియార్, అంజలి అమ్మాళ్ ఆశయాలతో పార్టీని నడిపిస్తామని విజయ్ చెప్పుకొచ్చారు. మరోవైపు, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకేపైన నేరుగా విమర్శలు గుప్పించారు. బీజేపీ నిరంకుశత్వంతో వ్యవహరిస్తుందని విమర్శించారు. డీఎంకే ద్రవిడియన్ నమూనాపైనా విమర్శలు ఎక్కుపెట్టారు. ద్రవిడియన్ మోడల్‌ను డీఎంకే వక్రీకరిస్తోందని మండిపడ్డారు. తన రాజకీయ ప్రయాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారన్నారు. అరియలూరులో నీట్ విద్యార్థిని అనిత ఆత్మహత్య ఉదంతాన్ని గుర్తు చేసిన విజయ్.. ఆ పరీక్షపై తన వ్యతిరేకత వైఖరిని తెలియజేశారు. తనను ఆర్టిస్ట్ కాదని కొందరు విమర్శలు చేస్తున్నారంటూ వారికి కౌంటర్ ఇచ్చారు విజయ్. **తెలుగునాట ఎన్టీఆర్ ది చెరగని ముద్ర** కాగా, విజయ్ తొలి బహిరంగ సభకు అభిమానులు, కార్యకర్తలు లక్షలాదిగా తరలివచ్చారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని దళపతి విజయ్ ఇప్పటికే ప్రకటించారు. ద్రవిడ పార్టీలైన అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకేలతో పాటు బీజేపీని కూడా ఆయన శాసనసభ ఎన్నికల్లో ఎదుర్కోనున్నారు. విజయ్ పార్టీతో తమిళ రాజకీయాలు సరికొత్త మలుపు తిరగనున్నాయి.

# ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా సదర్ ఉత్సవం - హాకీ స్టిక్స్‌తో స్టెప్పులేసిన సీఎం రేవంత్

అని గుర్తు చేసుకున్న ఆయన,తెలంగాణ ఉద్యమంలో అంజన్ కుమార్ యాదవ్ పాత్ర మరపురానిదన్నారు. అంజన్ కుమార్‌ను గెలిపించి ఉంటే మంత్రి అయ్యి ఉండేవారని పేర్కొన్నారు. 'హైదరాబాద్‌లో విజయ్ డైయిరీ, హెరిటేజ్ డైయిరీ వచ్చింది. కానీ నగరంలో పేదవాడి నుంచి పెద్దోళ్ల వరకు పాలు కావాలన్నా వారి పిల్లలకు బలం కావాలన్నా యాదవుల సోదరులు పంచిన పాలే. పశుసంపదన పండగ పూట పూజించి పశుసంపదన కూడా దేవుళ్లతో సమానంగా పూజిస్తున్న యాదవులు సంస్కృతి దేశానికి ఆదర్శం. మూసీ అభివృద్ధికి సైతం యాదవులు అండగా నిలవాలి'–రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి సదర్ స్టెప్పులు : సదర్ అంటే యాదవుల ఖదర్ అన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, యాదవులకు రానున్న రోజుల్లో పదవుల్లో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. శ్రీకృష్ణుడిని ఆదర్శంగా తీసుకునే యాదవులు ధర్మం వైపు నిలబడాలని కోరారు. ఇక నుంచి ఏటా ప్రభుత్వమే అధికారికంగా సదర్ ఉత్సవం నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. మూసీ ఆధ్వానంగా తయారైందని, అందుకే మూసీని ప్రక్షాళన చేసి పునరుద్ధరించి అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ నగరం అభివృద్ధి చేయడం యాదవుల బాధ్యత కూడా అని ఉద్ఘాటించారు. యువకుడైన అనిల్ కుమార్‌ను రాజ్యసభకు పంపడం యాదవులపై ముఖ్యమంత్రికి ఉన్న ప్రత్యేక దృష్టికి నిదర్శనమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాగా ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి యాదవులు తరలివచ్చారు. అలాగే నగర నలుమూలల నుంచి యాదవులు సదర్ దున్నలను తీసుకువచ్చి ఆడించారు. ఈ సందర్భంగా ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ కోరిక మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సదర్ స్టెప్పులు వేసి అందరిని అలరించారు.

# కేటీఆర్‌ను ఎదుర్కోలేక..కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోంది..హరీశ్‌రావు ధ్వజం

ప్రత్యర్థులను ఎదురించలేని వాళ్లే ఇలా తరచూ కుటుంబాలను లక్ష్యంగా ఎంచుకుంటారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే దమ్ములేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా చిల్లర రాజకీయాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. కేటీఆర్,బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే దమ్ములేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా చిల్లర రాజకీయాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సర్కార్ అనుసరిస్తున్న ప్రతీకార రాజకీయాలు, డైవర్షన్ టాక్టిక్స్‌ను హరీశ్‌రావు ఖండించారు. అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసం వద్ద ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులను అరెస్టు చేయడాన్ని కూడా ఆయన తీవ్రంగా ఖండించారు.

# ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు.. ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఆమ్రపాలి

ఆమ్రపాలిని..ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వీసీఎండీగా ప్రభుత్వం నియమించింది. ఏపీ టూరిజం అథారిటీ సీఈఓగాను పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ జి.వాణిమోహన్‌ను బదిలీ చేసి.. సాధారణ పరిపాలనశాఖలో సర్వీసుల వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ప్రస్తుతం ఆ బాధ్యతలు చూస్తున్న పోల భాస్కర్‌ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్మికశాఖ ముఖ్యకార్యదర్శిగా వాణీ ప్రసాద్‌ను నియమించారు. కార్మికశాఖ అదనపు బాధ్యతల నుంచి ఎం.ఎం.నాయక్‌ను రిలీవ్ చేశారు. ఆరోగ్యం కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్‌గా వాకాటి కరుణను నియమించారు. జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

# రాజ్ పాకాల, శైలేంద్ర ఇళ్లలో సోదాలు: డీజీపీకి కేసీఆర్ ఫోన్

శాసనసభ / హైదరాబాద్ ప్రతినిధి : జన్వాడ ఫాంహౌస్ పార్టీ వ్యవహారం, ఆ తర్వాత రాజ్ పాకాల, శైలేంద్ర పాకాల ఇళ్లలో సోదాల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రంగంలోకి దిగారు. రాజ్ పాకాల, శైలేంద్ర పాకాల ఇళ్లల్లో సోదాలు నిర్వహించడంపై డీజీపీ జితేందర్‌కి కేసీఆర్ ఫోన్ చేశారు. ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా ఎందుకు తనిఖీలు చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే సోదాలు ఆపాలని డీజీపీని కోరారు కేసీఆర్. కాగా, శనివారం రాత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు చెందిన జన్వాడలోని 30 ఎకరాల్లో ఉన్న ఫాంహౌస్‌పై సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసిన విషయం తెలిసిందే. భారీ శబ్దాలతో ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. 21 మంది పురుషులు, 14 మంది మహిళలను అదుపులోకి తీసుకున్నారు. 35 మందితో నిర్వాహకులు మద్యం పార్టీ నిర్వహించినట్లు తెలిసింది. ఇక్కడ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. విజయ్ మద్దూరి అనే వ్యక్తి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధరించారు. ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. విదేశీ మద్యం సహా భారీగా లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు, కేటీఆర్ బావమరిది ఫాంహౌస్ పార్టీపై లోతుగా దర్యాప్తు జరిపించాలని సైబరాబాద్ పోలీసులకు కాంగ్రెస్ మహిళా నేతలు ఫిర్యాదు చేశారు. ఆదివారం సైబరాబాద్ కమిషనరేట్ కు వచ్చిన





ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత పోలీసు ఉన్నతాధికారులను కలిశారు. రాజ్ పాకాల ఫాంహౌస్‌లో జరిగిన పార్టీపై లోతైన దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, జన్వాడ ఫాంహౌస్ పార్టీ కేసు విచారణ చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీలత తెలిపారు. ఏ1గా ఫాంహౌస్ సూపర్ వైజర్ కార్తిక్, ఏ2గా రాజ్ పాకాలను చేర్చామని ఆమె చెప్పారు. నబంధనలు ఉల్లంఘించి పార్టీ నిర్వహించారని తెలిపారు. కర్ణాటక లిక్కర్ తోపాటు విదేశీ మద్యం కూడా స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. ఏడు లీటర్ల విదేశీ మద్యాన్ని సీజ్ చేశామని వివరించారు. ఫామ్ హౌస్ యజమాని, మాజీ మంత్రి కేటీఆర్ బంధువు రాజ్ పాకాల ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సీఐ శ్రీలత తెలిపారు. ఈ కేసు విచారణలో మరికొన్ని విషయాలు వెలుగులోకి రావాల్సి ఉందన్నారు.

# అధికారికంగా సదర్ వేడుకలు

శాసనసభ / హైదరాబాద్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వమే ఏటా సదర్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి ఏ రేవంత్రెడ్డి ప్రకటించా రు. పశుసంపద వృద్ధికి యాదవులు చేస్తున్న కృషి చాలా గొప్పదనీ, వారు రాజకీయంగా అందివచ్చి న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం మాజీ ఎంపీ అంజన్కుమార్ యాదవ్ నేతృత్వంలో తెలంగాణ సదర్ సమ్మేళనం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్రెడ్డి హాజరయ్యారు.



శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ అంజన్కుమార్ యాదవ్, ఎంపీ అనిల్కుమార్ యాదవ్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దున్నపోతు లను అందంగా అలంకరించి, వాటితో పలు విన్యాసాలు చేయించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్ నగరాభివృద్ధిలో యాదవుల పాత్ర ప్రముఖమైనదని చెప్పారు. నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణ మనీ, ఇకపై ఏటా రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా వీటిని నిర్వహిస్తుందన్నారు. సదర్ సమ్మేళనాన్ని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాల న్నారు. యాదవులు రాజకీయం గా ఎదగాలనే అనిల్కుమార్ యాదవ్ను రాజ్య సభకు పంపించామన్నారు. భవిష్యత్లో రాజకీయాల్లో యాదవుల కు సము చిత స్థానం కల్పిస్తామన్నారు. అప్పట్లో మూసీ పరివాహక ప్రాంతాల్లో యాద వులు పశుగ్రాసాన్ని పెంచుకునేవారనీ, మురికి కూపంగా మారిన మూసీకి పునరుజ్జీవం కల్పిద్దామనీ చెప్పారు. నగరాభివృద్ధికి యాదవులు అండగా నిల వాలనీ, ఎన్ని దుష్టశక్తులు అడ్డొచ్చినా హైదరాబాద్ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేబాధ్యత కాంగ్రెస్పార్టీదేనని అన్నారు. మూసీ పరివాహక ప్రాంత వాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తున్నామని తెలిపారు. కురు క్షేత్రంలో అధర్మం ఓడిందనీ, యాదవులు ధర్మంవైపు నిలబడాలని కోరారు.

## కూల్చివేతలు, కూల్చివేశాక వదిలేసే వ్యర్థాలపై హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు

హైడ్రా తొలగిస్తే మాత్రం ఖర్చును నిర్మాణదారుడు భరించాల్సి ఉంటుందని వెల్లడి కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోసారి స్పష్టతనిచ్చారు. ప్రభుత్వ అనుమతులు ఉన్న భవనాలను హైడ్రా కూల్చివేయదని హామీ ఇచ్చారు. సర్వే నెంబర్లు మార్చి, తప్పుడు సమాచారంతో అనుమతులు పొంది ఉంటే కనుక చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు. తప్పుడు అనుమతులతో చెరువులు, నాలాలను ఆక్రమించిన నిర్మాణాలు కూల్చుతామని వెల్లడించారు. హైడ్రా వంద రోజులు పూర్తి చేసుకుందన్నారు. హైడ్రా అక్రమ నిర్మాణాలను కూల్చుతుందని, ఆ తర్వాత వ్యర్థాలను తొలగించే బాధ్యత బిల్డర్లదే అన్నారు. వ్యర్థాలను తొలగించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలువైన వస్తువులను తీసుకెళ్లి... మిగతా వ్యర్థాలను వదిలేస్తే హైడ్రా తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. అలా కాని పరిస్థితుల్లో వ్యర్థాలను హైడ్రా తొలగిస్తే అందుకయ్యే ఖర్చును నిర్మాణదారుడి నుంచి వసూలు చేస్తామన్నారు.

## మరికొద్ది రోజుల్లో బస్సు యజమానులుగా డ్వాక్రా మహిళలు

ఖమ్మం కలెక్టరేట్‌లోని మహిళా శక్తి క్యాంటీన్, బస్సు షెల్టర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వడ్డీలేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామన్నా రు. వాళ్లకు రూ.25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు."ఆర్టీసీలో డ్వాక్రా సంఘాలను భాగస్వామ్యం చేయాలని ఆలోచిస్తున్నాం. మరికొద్ది రోజుల్లో డ్వాక్రా మహిళలు బస్సు యజమానులుగా మారతారు. వాళ్లకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయిస్తాం. ఆ వాహనాలను ఆర్టీసీకి అద్దెకు ఇప్పిస్తాం. మహిళల భాగస్వామ్యంతో ఖమ్మంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. వడ్డీ లేని రుణాల పంపిణీని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి" అని భట్టి విక్రమార్క తెలిపారు.

## దీపావళి ధమాకా నమ్మితే తుస్.. సైబర్ మోసగాళ్ల నయా మోసాలు

తక్కువ ధరకే వస్తువుల విక్రయమంటూ వాట్సాప్ లింకులు దీపావళి ముంగిట సైబర్ నేరగాళ్లు నకిలీ టపాసులు పేలుస్తున్నారు. ప్రముఖ ఈ–కామర్స్ సంస్థల పేర్లతో నకిలీ వెబ్‌సైట్ల లింకులు పంపించి ఆర్డర్ చేయాలంటూ డబ్బు కొట్టేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వారం రోజులుగా దీపావళి పేరుతో మోసపూరిత లింకులు పెద్దఎత్తున వెళ్తున్నట్లు సైబర్‌క్రైమ్ పోలీసులు తెలిపారు. వెబ్‌లింకులు.. ఏపీకే ఫైళ్లు.. దీపావళికి చాలామంది వస్త్రాలు, వాహనాలు, వంట, ఇంటి సామగ్రి, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, ఫర్నీచర్ తదితర వస్తువుల్ని కొనేందుకు ఆసక్తి చూపుతుంటారు. దీనికి తగ్గట్టే ఈ–కామర్స్ వెబ్‌సైట్లు పోటాపోటీగా ప్రత్యేక ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఇదే అవకాశంగా సైబర్ ముఠాలు రంగంలోకి దిగుతున్నాయి. పండగ ఆఫర్ పేరుతో వెబ్‌లింకులు, ఫోన్ డేటా మొత్తం గ్రహించే ఏపీకే ఫైళ్లను వాట్సాప్‌నకు పంపిస్తున్నారు. వీటిని క్లిక్ చేస్తే వెబ్‌సైట్‌లోకి తీసుకెళ్తుంది. పొరపాటున డబ్బు చెల్లించినా వస్తువులు మాత్రం డెలివరీ అవ్వవు. నేరగాళ్లు ఈ–కామర్స్ వెబ్‌సైట్లలో 50 శాతం రాయితీ పొందాలంటూ ఏపీకే ఫైల్స్‌తో కూడిన లింకులు పంపిస్తున్నారు. వీటిని క్లిక్ చేస్తే ఫోన్‌లోని ఫోటోలు, వ్యక్తిగత వివరాలన్నీ నేరగాళ్ల చేతుల్లోకి వెళుతుంది. కార్లు, బైకులు గెలుచుకోవడానికి బంపర్ డ్రా, లాటరీల పేరుతో ఈ–కామర్స్ సంస్థల పేర్లతో సందేశాలు పంపిస్తున్నారు. నిజమేనని నమ్మితే జేబు ఖాళీనే. గూగుల్‌లో మోసపూరిత ప్రకటనలు సాధారణంగా పండగ ఆఫర్ల కోసం గూగుల్‌లో సెర్చ్ చేస్తుంటాం. ఇలా వెతికినప్పుడు గూగుల్ ఆల్గారిథమ్ ఆధారంగా ఆ వస్తువులకు సంబంధించి ప్రకటనలు వస్తుంటాయి. సైబర్ నేరగాళ్లు ప్రజల్ని బోల్తా కొట్టించేందుకు గూగుల్‌లోనూ నకిలీ ప్రకటనలు ఇస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రూ.50 వేల విలువ చేసే ఫర్నీచర్ రూ.10 వేలకు, రూ.5 వేలకు రిఫ్రిజరేటర్ వంటి ప్రకటనలు పండగ రోజు ఆత్మీయులు, స్నేహితులకు వాట్సాప్, ఇతర వేదికల ద్వారా ఇటీవల శుభాకాంక్షల పేరుతోనూ కొన్ని లింకులు వస్తున్నాయి.

( మొదటి పేజీ తరువాయి )

# షాకింగ్ వీడియోతో దేశంలో డిజిటల్ అరెస్ట్ లపై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు!

**డిజిటల్ అరెస్ట్.. సైబర్ మోసాలపై మోదీ ఏమన్నారంటే**

దీనికి సంబంధించిన వీడియోను కూడా చూపిస్తూ సైబర్ నేరాల పైన మాట్లాడిన ప్రధాని మోదీ ఏ ప్రభుత్వ సంస్థలు ప్రజలను ఫోన్లో బెదిరించడం మరియు డబ్బు డిమాండ్ చేయడం జరగవని తెలిపారు. ఇక అటువంటి ప్రయత్నాలను రికార్డ్ చేయాలని కూడా ప్రజలకు సూచించారు .

**నకిలీ పోలీస్ స్టేషన్లు, నకిలీ ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీలతో మోసం**

సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఒక వీడియోను చూపించి ఆ వీడియోలో వ్యక్తులను మోసం చేయడానికి ఏ విధంగా ప్రయత్నం చేశారో తెలిపారు. సైబర్ నేరగాళ్లు నకిలీ పోలీస్ స్టేషన్లను, ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీ కార్యాలయాలను కూడా సెటప్ చేసి కాల్ చేస్తారని, సమయం లేదని చెబుతూనే బాధితుల పైన ఒత్తిడి తెస్తారని ఆ సమయంలో బాధితులకు ఆలోచించే అవకాశం కూడా ఉండదని తెలిపారు.

**సైబర్ నేరాల నియంత్రణకు మోదీ మూడు మార్గాలు**

ఈ క్రమంలోనే దేశంలో చాలామంది లక్షల రూపాయలు సైబర్ నేరగాళ్ల వల్ల పోగొట్టుకుంటున్నారని పేర్కొన్నారు. సైబర్ నేరాలను నియంత్రించడానికి ఆపండి.. ఆలోచించండి.. చర్య తీసుకోండి అంటూ మూడు మార్గాలను తెలిపారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వవద్దని, వ్యక్తిగత సమాచారం ఇవ్వటం ఆపాలన్నారు.

**ఈ పని చెయ్యాలని దేశ ప్రజలకు మోదీ సూచన**

ఏ ప్రభుత్వం ఏజెన్సీ మీకు వీడియో కాల్స్ చేయదని అలాంటి కాల్స్ ఏవైనా వస్తే ఒక్క క్షణం ఆలోచించాలన్నారు. ఆపై చర్యలో భాగంగా తక్షణం రికార్డు చేయమని తెలిపారు. వెంటనే సైబర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయమని, ప్రభుత్వ ఏజెన్సీలకు ఫిర్యాదు చేయాలని సూచించారు. చట్టంలో డిజిటల్ అరెస్టు లాంటి వ్యవస్థ లేదని డిజిటల్ అరెస్టు విషయంలో జరుగుతున్న మోసానికి వ్యతిరేకంగా ప్రభుత్వ సంస్థలు పని చేస్తున్నాయని మోడీ తెలిపారు.

**అవగాహనతో అడుగు వెయ్యండి**

డిజిటల్ నేరగాళ్లు, సైబర్ నేరాలపై పోరాటంలో యువతతో పాటు విద్యార్థులు ముందుకు రావాలని ఇతరులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఫైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోడీ సూచించారు.

# అది ఫామ్‌హౌజ్ కాదు.. నా బావమరిది ఉండే ఇల్లు.. అది రేవ్ పార్టీ కాదు.. ఫ్యామిలీ దావత్. : కేటీఆర్

' కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారి వరుస వైఫల్యాలు.వంద రోజుల్లో చేస్తానన్న ఆరు గ్యారంటీలు కావచ్చు.. మూసీ కుంభకోణం కావచ్చు.. లేదా.. బావమరిదికి కట్టబెట్టిన అమృత్ టెండరే కావచ్చు.. వారు చేస్తున్న వివిధ స్కామ్‌లను ఎండగడుతూ ప్రధాన ప్రతిపక్షంగా నిరంతరం బీఆర్ఎస్ పార్టీ ఈ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేవిధంగా వ్యవహరిస్తుంది. జంకకుండా, బెదరకుండా, ఎక్కడా రాజీ పడకుండా గత 11 నెలలుగా ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా అన్ని తట్టుకుంటూ మా కార్యకర్తలు, నాయకులు ధీరోదాత్తంగా కేసీఆర్ నేర్పిన ఉద్యమబాటలో నడుస్తూ వచ్చాం. ఈ రోజు వాటికి రాజకీయంగా సమాధానం చెప్పే సమర్థత లేదు. రాజకీయంగా మేం లేవనెత్తిన ప్రశ్నలకు వివరణాత్మకంగా ప్రజల్ని సంతృప్తిపరిచేవిధంగా సమాధానం చెప్పే పరిస్థితి అంతకంటే లేదు. ఆరు గ్యారంటీల అమలు గానీ.. ఇంకా చాలా విషయాలపై ప్రభుత్వంలో ఏ ఒక్కరూ ముందుకొచ్చి సమాధానం చెప్పే పరిస్థితి లేదు. అందుకే మమ్మల్ని రాజకీయంగా ఎదుర్కోలేక.. మా కుటుంబసభ్యులు, మా బంధువుల మీద కేసులు బనాయించి, కుట్రలు చేసి, మా మానసిక స్థైర్యాన్ని దెబ్బతీయాలి, ఆత్మస్థైర్యం దెబ్బతీయాలి, ఈ కుట్రలతో మా గొంతు నొక్కాలనే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నట్లు కనిపిస్తుంది.' అని కేటీఆర్ అన్నారు. కానీ రేవంత్ రెడ్డికి, రాహుల్ గాంధీకి చెప్పేది ఒక్కటే అని.. తాము ఉద్యమంలో అడుగుపెట్టిన నాడే చావుకు తెగించి వచ్చిన వాళ్లమని గుర్తుచేశారు. కేసులకో.. మీరు చేసే చిల్లర ప్రయత్నాలకు భయపడేవాళ్లం కాదని స్పష్టం చేశారురేవ్ పార్టీ అంటూ ఇవాళ పొద్దుట్నుంచి ఒక ప్రహసనంలా ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ' ఇవాళ తెలంగాణలో ఒక కుటుంబం తన కుటుంబసభ్యులతో, బంధుమిత్రులతో దసరాకో, దీపావళికో.. తమ ఇంట్లో దావత్ చేసుకోవడం కూడా తప్పేనట. దానికి కూడా పర్మిషన్ కూడా తీసుకోవాలట. ఇది ఎన్నడూ లేదు కాబట్టి మాకు తెల్వది.' అని అన్నారు. ' ఇక అది ఫామ్ హౌజ్ అని అంటున్నారు. అది ఫామ్‌హౌజ్ కాదు అది నా బావమరిది రాజ్ పాకాల ఉండే ఇల్లు. ఆయన హైదరాబాద్‌లోని ఒక గేటెడ్ కమ్యూనిటీలో ఉంటుండె. అక్కడ ఇల్లు ఖాళీ చేసి 15 రోజుల కిందట జన్వాడలోని రిజర్వ్ కాలనీలో కట్టుకున్న ఇంటిలో గృహప్రవేశానికి వెళ్లిండు. ఇండ్లళ్లకు పోయినప్పుడు బంధుమిత్రులను పిలవలేకపోయిండు.. వాళ్లందర్నీ దసరా, దీపావళి సందర్భంగా పిలుచుకుని ఇండ్లళ్లకు పోయిన దావత్ అది.. ఫ్యామిలీ ఫంక్షన్ అది' అని కేటీఆర్ స్పష్టం చేశారు. సోషల్‌మీడియాలో కొంతమంది పైశాచికత్వంతో అది రేవ్ పార్టీ అని చెబుతున్నారని మండిపడ్డారు.రేవ్ పార్టీ అంటే అసలు అర్థం తెలుసా మీకు. ఆ దావత్‌లో మా అత్తమ్మ ( నా భార్య వాళ్ల తల్లి ) ఉంది.. చిన్న పిల్లలు ఉన్నారు. రెండు, నాలుగు, ఏడేళ్ల వయసు ఉన్న పిల్లల నుంచి డెబ్బై ఏళ్ల వయసు ఉన్న పెద్దావిడ దాకా ఉంటే.. ఒక కుటుంబమంతా బంధుమిత్రులతో కలిసి భోజనం చేస్తుంటే.. దాన్నొక భూతద్దంలో పెట్టి రేవ్ పార్టీ అని ప్రచారం చేసి ఇవాళ పైశాచిక ఆనందం పొందుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అది ఫామ్‌హౌజ్ కాదు తన బావమరిది ఇల్లు అని.. అక్కడ జరిగింది ఫ్రెండ్స్, ఫ్యామిలీ గ్యాదరింగ్ అని పునరుద్ఘాటించారు. ' పురుషులు, మహిళలు పార్టీలో ఉన్నారని పొద్దుట్నుంచి మాట వింటూనే ఉన్నా.. వాళ్లు పురుషులు, మహిళలు కాదు.. భార్యాభర్తలు.. కుటుంబసభ్యులు. వాళ్లను కూడా విడదీసి పురుషులు, మహిళలు అంటూ అనుమానాలు కలిగేవిధంగా ప్రచారం చేశారు.' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు21 గంటలు శోధించి చివరికి తెలుసుకున్నదేంటని ప్రశ్నించారు. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా వారి తీరు ఉందని ఎద్దేవా చేశారు.డ్రగ్స్ ఆనవాళ్లు ఏమీ దొరకలేవని ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఎక్సైజ్ సీఐనే స్టేట్‌మెంట్లు ఇచ్చారని చెప్పారు. ఫ్యామిలీ అంతా కూర్చొని పార్టీ చేసుకునే దగ్గర డ్రగ్స్ అని ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇక్కడ బాధాకరమైన విషయమేంటంటే.. పురుషులు, మహిళలు అంటూ అనుమానం కలిగేలా మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. అక్కడ యూరిన్ టెస్టులు చేసింద్రు. పొద్దుట్నుంచి తన బావమరిదిని కాంగ్రెస్, బీజేపీ నాయకులు దూషిస్తున్నారని అన్నారు. ఇవాళ తన బావమరిదితో పాటు 12 మందికి నెగెటివ్ వచ్చిందని తెలిపారు. ఒక వ్యక్తిది మాత్రమే పాజిటివ్ వచ్చిందని అన్నారు. ఆ ఒక్కడికి పాజిటివ్ వస్తే ఆయన ఎక్కడ డ్రగ్స్ తీసుకున్నడో అది శోధించకుండా, ఇవాళ ఈ విచ్ హంటింగ్ ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

## రాజ్‌పాకాల సోదరుడి విల్లాలో సోదాలు.. భారాస నేతల అరెస్టు



**శాసనసభ / హైదరాబాద్ :** రాయదుర్గం ఓరియన్ విల్లాస్‌లోని రాజ్ పాకాల సోదరుడు రాజేంద్రప్రసాద్ విల్లాలో తనిఖీల సందర్భంగా ఎక్సైజ్ పోలీసులు, భారాస నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. విల్లాలోకి వెళ్తోన్న ఎక్సైజ్ అధికారులను భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. సెర్చ్‌వారెంట్ లేకుండా ఎలా తనిఖీలు చేస్తారని వాగ్వాదానికి దిగారు. దీంతో మాగంటి గోపీనాథ్, వివేకానంద, బాల్క సుమన్ సహా పలువురు భారాస నేతలను అరెస్టు చేశారు. అనంతరం ఎక్సైజ్ అధికారులు రాజేంద్రప్రసాద్ విల్లాలో సోదాలు నిర్వహించారు. జన్వాడ ఫామ్‌హౌజ్‌లో మద్యం పార్టీకి ఆతిథ్యం ఇచ్చారన్న కారణంతో రాయదుర్గంలోని రాజ్‌పాకాల ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఓరియన్ విల్లాలో రాజ్ పాకాల ఉన్నట్లు సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించేందుకు అక్కడికి వెళ్లారు. విల్లాకు తాళం వేసి ఉండటంతో ఎక్సైజ్ సిబ్బంది కాసేపు వేచి చూశారు. సమీపంలోని మరో విల్లాలో ఉన్నారని సమాచారం రావడంతో అధికారులంతా అక్కడికి వెళ్లారు. ఈలోగా భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్న భారాస నేతలు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు.

## లక్ష్యం పెట్టుకుని సీఎస్ఆర్ నిధులను ఖర్చుచేయాలి



**శాసనసభ / హైదరాబాద్ :** పరిశ్రమలు సామాజిక కర్తవ్యాన్ని నెరవేర్చాలనీ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం లక్ష్యాలను నిర్దేశించుకుని సీఎస్ఆర్ నిధులను ఖర్చుపెట్టాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) పిలుపునిచ్చారు. పలు కంపెనీల ప్రతినిధులతో మారుమూల ప్రాంతాల్లో త్వరలో బస్సుయాత్ర నిర్వహిస్తామని ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్లోని ప్రజాభవన్లో పలు కార్పొరేట్ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో మంత్రి సీతక్క భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..ఒక్కో కంపెనీ ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకోవాలని సూచించారు. ఆదిలాబాద్, ములుగు వంటి అటవీ ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టి స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని సూచించారు. కంపెనీలు పే బ్యాక్ టు సొసైటీ నినాదంతో తమ సామాజిక బాధ్యతను, కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు. ఒక లక్ష్యంతో సీఎస్ఆర్ నిధులను వెచ్చిస్తే మార్పు తథ్యమని నొక్కి చెప్పారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న అవకాశాలను, వనరులను, అవసరాలను కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలకు తెలియచెప్పేందుకు వారితో కలిసి త్వరలో బస్సు యాత్ర చేపట్టనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ములుగు, ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు దివాకర్ టీఎస్, రాజర్షిషా, పలు కంపెనీలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేలుతున్న ఉల్లిపాయలు



**శాసనసభ / హైదరాబాద్ :** దీపావళి పండుగ రోజు చిన్నారులు ఉల్లిపాయ టపాసులు పేలుస్తుంటారు కదా. అయితే పండుగకు ఇంకా పది రోజుల సమయం ఉండగానే వంటింటిలో ఉల్లిగడ్డలు పేలిపోతున్నాయి. అదేమిటంటారా? ఉల్లి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. చిల్లర మార్కెట్లో కిలో ఉల్లి ధర రూ. 60-80 పలుకుతోంది. దీపావళి నాటికి ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి ఉల్లిని ఎక్కువగా పండించే రాష్ట్రాలలో భారీ వర్షాల కారణంగా పంట దెబ్బతినడం, సరఫరాలకు ఆటంకం ఏర్పడమే దీనికి కారణమని మార్కెట్ నిపుణులు తెలిపారు. ఆలస్యమవుతున్న పంట కోత ఉల్లితో పాటు టమాటాలు, వంట నూనెల ధరలు కూడా భగ్గుమనడంతో గత నెలలో ద్రవ్యోల్బణం తొమ్మిది నెలల గరిష్ట స్థాయికి చేరింది. ఈ నెలలో ఆహార ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉంది. నాసిక్లోని అతి పెద్ద లాసల్గాన్ హోల్సేల్ మార్కెట్లో గత నెల రోజులుగా కిలో ఉల్లి ధర రూ.45-50 మధ్య నడుస్తోంది. అనేక దక్షిణాది రాష్ట్రాలలో ఇప్పుడు ఖరీఫ్ పంట కోతలు కొనసాగుతున్నాయి. దీంతో ధరలు తగ్గవచ్చునని కేంద్రం అంచనా వేసింది. అయితే నిరంతరాయంగా కురుస్తున్న భారీ వర్షాలతో అనేక ప్రాంతాలలో పంట నాణ్యత దెబ్బతిన్నది. పొలాలన్నీ నీటితో నిండిపోయాయి. ఉల్లి సేకరణ 10-15 రోజులు ఆలస్యం కావచ్చు. దీంతో సరఫరాలకు మరింత ఆటంకం ఏర్పడే అవకాశం ఉంది. భారీ వర్షాలు పడిన ప్రాంతాలలో ఖరీఫ్ పంట కోత ఆలస్యం అవుతుందని, దీనివల్ల కనీసం రెండు మూడు వారాల వరకూ ధరలు స్థిరంగా ఉంటాయని మార్కెట్ నిపుణులు చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా చేతికి వచ్చిన పంట నాణ్యత దెబ్బతిన్నది. కర్నూలులోనూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని ఇతర ప్రాంతాలలోనూ తీవ్ర వర్షాల వల్ల ఉల్లి నాణ్యత గణనీయంగా పడిపోయిందని హైదరాబాదులోని స్వామి అయ్యప్ప ట్రేడర్స్ యజమాని ప్రమోద్ కుమార్ తెలిపారు. వంటనూనెలు కూడా..ఆగస్టులో ద్రవ్యోల్బణం ఐదు సంవత్సరాల కనిష్ట స్థాయి 3.65 శాతానికి చేరింది. అయితే ఉల్లిగడ్డలు, టమాటాలు, వంటనూనెల ధరలు పెరగడంతో సెప్టెంబరులో తొమ్మిది నెలల గరిష్ట స్థాయి 5.49 శాతానికి చేరుకుంది. వినియోగ దారుల ధరల సూచీ (సీపీఐ)లో ప్రధాన భాగమైన ఆహార ద్రవ్యోల్బణం ఆగస్టులో 5.66 శాతం ఉండగా సెప్టెంబరులో 9.24 శాతానికి పెరిగింది. రెండు నెలల విరామం తర్వాత వంటనూనెల ధరలు సెప్టెంబరులో పెరిగాయి. చేసుకుంటోంది. అక్టోబరులో టన్ను పామాయిల్ ధర 4000 మలేసియా రింగిట్లు (కొన్ని సందర్భాలలో దీనిని మలేసియా డాలర్లుగా చెబుతారు) ఉండవచ్చునని ఆ దేశ పామాయిల్ బోర్డు తెలిపింది.

## మద్యం తాగి శృంగారంలో పాల్గొంటున్నారా..?

మద్యం సేవించడం మన ఆరోగ్యంపై అనేక తీవ్రమైన ప్రభావాలను చూపుతుంద ని హెచ్చరించింది. ఈ రోజుల్లో మహిళలు పురుషులతో పాటు సమానంగా మద్యం సేవిస్తున్నారు. మహిళలు మద్యం తాగడానికి అనేక కారణాలు ఉండవచ్చు. ఇవి సామాజిక, మానసిక, శారీరక మరియు కొన్నిసార్లు సాంస్కృతిక కారణాలు కూడా కావచ్చు. ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వల్ల సెక్స్ సామర్థ్యం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే మద్యం మన శరీరం మీద మాత్రమే కాకుండా, మన వ్యక్తిగత సంబంధాల మీద కూడా ప్రభావం చూపుతుంది.

**మద్యం తాగి శృంగారం చేయడం వల్ల కలిగే ప్రధాన నష్టాలు**

మద్యం మెదడుపై ప్రభావం చూపుతుంది, దీనివల్ల లైంగిక కోరిక తగ్గడం, సలనం కావడంలో ఇబ్బంది పడటం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మద్యం తాగినప్పుడు, ప్రేరణను నియంత్రించే మెదడు భాగంపై ప్రభావం పడుతుంది, దీనివల్ల అకాల సలనం అనే సమస్య ఎదురవుతుంది. మద్యం రక్తనాళాలను సంకోచింపజేస్తుంది, దీనివల్ల లైంగిక అవయవాలకు రక్త ప్రసరణ తగ్గి, లైంగిక ఉత్తేజం తగ్గుతుంది. మద్యం స్త్రీ, పురుషులలో సంతానోత్పత్తి సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. మద్యం తాగి శృంగారం చేయడం వల్ల భాగస్వాముల మధ్య విశ్వాసం కోల్పోవడం, అపోహలు పెరగడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. మద్యం తాగి శృంగారం చేయడం వల్ల కొన్ని సందర్భాల్లో కుటుంబం, సమాజం నుండి వ్యతిరేకత ఎదురవచ్చు.



**మద్యం తాగకుండా ఆరోగ్యకరమైన లైంగిక జీవితం కోసం**

పండ్లు, కూరగాయలు, గింజలు వంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల లైంగిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. రోజూ కొంతసేపు వ్యాయామం చేయడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ మెరుగు పడుతుంది. తగినంత నిద్ర పోవడం వల్ల శరీరం విశ్రాంతి పొంది, లైంగిక కోరిక పెరుగుతుంది. యోగా, ధ్యానం వంటి వాటి ద్వారా ఒత్తిడిని నిర్వహించు కోవచ్చు. వైద్యుడిని సంప్రదించండి: ఏదైనా లైంగిక సమస్య ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

**ముఖ్యంగా**

మద్యం తాగడం అనేది ఆరోగ్యానికి హానికరం. మద్యం తాగి శృంగారం చేయడం వల్ల కలిగే నష్టాలు వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటాయి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా లైంగిక జీవితాన్ని మెరుగుపరచుకోవచ్చు.

## తాగి దొరికిన కేసులో బుకాయించి మాట్లాడితే తప్పు ఒప్పైతదనుకుంటే పొరపాటు

**శాసనసభ / హైదరాబాద్ :** దొరికిన దొంగలు మళ్ళీ సమర్తించుకునే విధంగా ప్రభుత్వాన్ని బదనం చేస్తున్నారని, తాగి దొరికిన కేసులో బుకాయించి మాట్లాడితే తప్పు ఒప్పైతదనుకుంటే పొరపాటు అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వానికి అనేక ప్రజాహిత పనులు కార్యక్రమాలు ఉన్నాయి..నిన్న ఒకవైపు కేబినెట్ సమావేశం అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని, పోలీసులు విధి నిర్వహణలో స్థానికుల పిర్యాదు మేరకు రైడ్ చేస్తే దొరికిన రాజకీయ పెద్దల బంధువులు అది ఒప్పు అన్నట్లుగా పోలీసులను విమర్శించే విధంగా జరుగుతుందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. విచారణ కొనసాగుతుంది. ప్రభుత్వం నుండి ఎలాంటి కక్ష సాధింపు దోరణిలో పోలీసులు అక్కడికి వెళ్లి రైడ్ చేయమని చెప్పలేదని, ముఖ్యమంత్రి మంత్రులు ప్రజాహిత కార్యక్రమాల్లో ఉన్నారన్నారు. కావాల్సికొని ఈ అంశాన్ని రాజకీయ చేయడానికి మాజీ మంత్రులు ,శాసనసభ్యులు ప్రైవేట్ ఫంక్షన్ లో కూడా తాగినప్పు డు అనుమతి అవసరం అని తెలుసుకోవాలని, పోలీసులను ప్రతి ఫాం హౌస్ లో ఏం జరుగుతుందని క్షుణ్ణంగా చూడామని చెప్పలేదన్నారు. ఫిర్యాదు ద్వారా వచ్చిన అంశం మీద బీజేపీ హోంశాఖ సహాయ మంత్రి కుమ్మక్కై కేసును నిర్వీర్యం చేస్తున్నారని అంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఏం మాట్లాడరని ఆయన అన్నారు. ఈ కేసు మీద మీ పార్టీ స్టాండ్ ఏంటో కిషన్ రెడ్డి చెప్పాలని, బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని రక్షించడానికి మాదకద్రవ్యాలు తీసుకోవడం మా జన్మహక్కు అనే విధంగా మాట్లాడడాన్ని సమాజం చూస్తుందన్నారు మంత్రి



పొన్నం. అంతేకాకుండా.. 'ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, రాష్ట్ర ప్రభుత్వం,మంత్రులు ఫాం హౌస్ లో మీద రైడ్ చేయమని చెప్పలేదు.. అర్ధరాత్రి వచ్చిన డిస్టబెన్స్ ఫిర్యాదు మేరకు రైడ్ జరిగిందని ప్రాథమిక విచారణ తేలింది.. మీరు నిజంగా నిర్దోషులైతే చట్టం ద్వారా క్లారిఫికేషన్ తెచ్చుకోండి.. కేసును వదిలిపెట్టి హోంశాఖ సహాయం మంత్రి పోలీసుల ఆత్మస్థైర్యం దెబ్బతీసే విధంగా వారి సామర్థ్యతను శంకిస్తున్నారు. పోలీసుల ఆత్మస్థైర్యం దెబ్బతీయద్దు.. రాజకీయ మిత్రులకు లొంగకుండా కేసు విచారణ చేయాలని పోలీసులను కోరుతున్నా.. రాజకీయాల్లో ఉన్నవారు కేసులు నిర్వీర్యం చేయడానికి ఆరోపణలు చేసి అక్రమంగా బనాయించాల్సిన అవసరం లేదు.. న్యాయం ప్రకారం ,చట్టం ప్రకారం కేసు నిర్వహించ ండి.. చట్టం ,శాంతి భద్రతలకు ప్రజాస్వామ్యం దానికి సంబంధించిన విషయంలో ఎలా ఉండాలో ప్రభుత్వం వల్ల వ్యవహరిస్తుంది.. ఎక్కడ కక్ష సాధింపు చర్యలు లేవు.. మాజీ మంత్రులు బిహారీ శాసనసభ్యులు ఆలోచన చేయాలి ఇందులో ముఖ్యమంత్రి, మంత్రుల ఇన్వాల్వ్మెంట్ ఉందనడం వారి అవివేకం..' అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## కారణం, వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారు..



**శాసనసభ / హైదరాబాద్ :** జన్వాడ ఫార్మ్ హౌస్, కేటీఆర్ ఇంట్లో పోలీసులు సోదాలు చేయడం పై మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మండిపడ్డారు. ఆయన మీడియాతో మాట్లడుతూ..KTR ఇంటి పై దౌర్జన్యంగా దాడి చేయడం ఖండిస్తున్నామ న్నారు. కారణం, వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారని, ప్రతిపక్ష పార్టీ నేత ఇంటిపై పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నార న్నారు. ఎక్కడ ఏదో జరిగితే అది KTR కి ఎం సంబంధమని జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. రేవంత్ సోదరులపై చాలా ఆరోపణలు వస్తున్నాయని, రేవంత్ సోదరుల ఇళ్ళ పై పోలీసులకు ఇలాగే చేసే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు. స్వయంగా పోలీసులే రేవంత్ తమ్ముడితో సెటిల్ చేసుకోమ్మని బాధితులకు చెబుతున్నారని, కాంగ్రెస్ , బీజేపీ కలిసి ఆడుతున్న నాటకమన్నారు జగదీష్ రెడ్డి. పై నుండి మోడీ , ఆదానీలే రేవంత్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని, నిజామ్ కాలంలో కూడా ఇంతలా దుర్మార్గంగా పనిచేయలేద న్నారు జగదీష్ రెడ్డి. చిల్లర దాడులు మమ్మల్ని భయపెట్టలేవు.. మాకు అరెస్టులు కొత్త కాదని ఆయన వ్యాఖ్యానించారు.

అంతేకాకుండా..FIR సెర్చ్ వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారు. ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకే ఇలాంటి దాడులు. ప్రతిపక్ష నేతగా ప్రజల్లో KTR కి వస్తున్న ఆదరణ తట్టుకోలేకే దాడులు. వరదల సందర్భంగా భౌతిక దాడులు చేస్తేనే ఎం కాలేదని ఇప్పుడు పోలీసులను వాడుతున్నారు. ప్రజా గొంతుకైన KTR కి సమాధానం చెప్పలేక చిల్లర వేషాలు. పొంగులేటి ఇంట్లో విదేశీ వాచీల వ్యవహారం ఎటుపోయింది. మంత్రుల ఇళ్ళల్లో సోదా చేస్తే మీరనుకున్నయి దొరుకుతాయి. ఎన్ని కుట్రలు చేసినా మా ప్రజాపోరాటం ఆగదు. ప్రజలే KTR ని రక్షించుకుంటారు. సెక్యూరిటీ లేకుండా వస్తే KTR, రేవంత్ చేరిష్మా తెలుస్తుంది. తెలంగాణలో గృహ ప్రవేశానికి దావత్ లు జరగడం సర్వ సాధారణం. మంత్రులే పట్టపగలు తాగి తిరుగుతున్నారు వారికి పరీక్షలు చేస్తారా.. లేనివి ఉన్నట్టు సృష్టించి కేసులు బనాయించాలని చూస్తున్నా రు. మీరు ఎంత దుర్మార్గానికి దిగజారినా..KTR ఇమేజ్ పెరుగుతుంది తప్ప తగ్గదు.. కార్పొరేట్లకు దోచే కుట్రను దారిమరల్చేందుకే ఇదంతా.. చట్ట పరిధిలో పనిచేయకపోతే డీజీపీ సమాధానం చెప్పాల్సి ఉంటుంది. తప్పకుండా తగిన మూల్యం తప్పదు.. కాంగ్రెస్ చెప్పినట్లు కాకుండా పోలీసులంతా చట్ట పరిధిలో పనిచేయండి.. రౌడీల్లాగా చట్టవిరుద్ధంగా పోలీసులు వస్తున్నారు.. అనుమతి లేకుండా రావడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి.. వెంటనే సోదాలు అపి పోలీసులు వెనక్కి రావాలి.. దాడులు ఇలానే కొనసాగితే పోలీసుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..' అని జగదీష్ రెడ్డి అన్నారు.

## రైతుబంధు ఇవ్వడంలేదు.. రైతుబంధు ఉందో, లేదో తెలియదు



**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలవుతోంది పూర్తిగా పాలన గాడి తప్పింది ఆర్థిక వ్యవస్థ గందరగోళంగా ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇవాళ బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర లక్ష్య సాధన అంశాలు కాంగ్రెస్ తోనే సాధ్యమని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి అనేక ప్రగల్బాలు పలికి గద్దెనెక్కి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వమ్ము చేసారని, 10నెలల కాంగ్రెస్ 10ఏళ్ల బీఆరెస్ పాలన దొందు దొందే రెండు పార్టీల పాలన ఒక్కటే అని ఆయన అన్నారు. గురుకుల పాఠశాలలకు రెంట్ ఇవ్వలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ ఉంది. నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్నట్లుగా కాంగ్రెస్ పరిస్థితి ఉందన్నారు. రూ. 5, రూ. 10 లక్షల కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించలేని, వీధి లైట్లు సరిచేసే కార్మికులకు జీతాలు ఇవ్వలేని, కొత్త వీధిలైట్లను నిధులివ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. రూ. 2500 మహిళలకు హామీ రాలేదని, పెళ్లి చేసుకుంటే తులం బంగారం ఇవ్వలేదన్నారు కిషన్ రెడ్డి. కాలేజీ విద్యార్థులకు స్కూటీలు సంస్థలకు ఆర్డర్ ఇవ్వలేదని, వితంతు, విద్యార్థులు, దివ్యాంగులు, ఒంటరి మహిళల పెన్షన్ పెంచలేదని ఆయన మండిపడ్డారు. విద్యార్థులకు ఇస్తున్న రూ. 5 లక్షల భరోసా కార్డు, యువతకు నిరుద్యోగ భృతి సీఎం ఆలోచన చేయలేదన్నారు. అంతేకాకుండా..'రైతు బంధు రాబంధుల పాలైంది. కౌలు రైతులకు ఇస్తామన్న రూ. 15వేలు కౌలుకే ఇచ్చారని విమర్శించారు. విద్యార్థుల మెస్ చార్జీల పెంపుపై అతీగతీ లేదు. దళితబంధు ఉన్నదా? ఊడిందా? తెలీదు.. బీసీ బంధు ఎవ్వరూ ఎత్తుకెళ్లారో తెలియదు. ఏ ఒక్క హామీ కూడా ఈ ప్రభుత్వం అమలు చేసే పరిస్థితి లేదు. ఇవన్నీ వదిలేసి మూసీ ప్రక్షాళనకు లక్షా యాభై వేట్ల కోట్లని ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు. ముందుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటో చెప్పాలన్నారు. బీఆర్ ఎస్ హయాంలో చేసిన అప్పులు.. ఈ పది నెలల్లో అస్సలు ఎంత? వడ్డీ ఎంత చెల్లించారో చెప్పాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నూతన అప్పులెంత? బీఆర్ఎస్ సంక్షేమ కార్యక్రమాలు ఉన్నాయా? ఊడబీకారా? ఎన్ని పథకాలున్నాయి? ఎన్ని రద్దు చేశారు? కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల పరిస్థితి ఏంటీ? వీటికి ఎంత ఖర్చు అవుతుంది? మిగతా ప్రభుత్వ ఖర్చులెంత, అభివృద్ధి పనులకెంత, రోడ్లు, పాఠశాలలు, హాస్టల్స్ నిర్మాణం, వంటివిషయాలు ఎలా అమలు చేస్తారు? దళితులు, మైనార్టీలు, యువత, రైతాంగంపై ప్రవేశపెట్టిన ప్రత్యేక కార్యక్రమాల నివేదిక ఏంటని నిలదీశారు? ఏ రకంగా ఆర్థిక వనరులు సమకూర్చుకుంటారు? ఏయే భూములు అమ్మాలనుకుంటున్నారు? మూసీలో భూములు ఎంతమేర అమ్ముతారు? లేదా ఆక్రమించుకుంటారా? ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గందరగోళంలో ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ ఆర్థిక పరిస్థితి భ్రష్టు పట్టించిందన్నారు. కాళేశ్వరం పేరుతో దోపిడీ చేస్తే కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి పది నెలల కాలంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందన్నారు. రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయన్నారు. ఫ్లాట్లు, ప్లాట్లు కొనే పరిస్థితి లేదన్నారు. పరిశ్రమల స్థాపన ఆగిపోయిందన్నారు. 10 నెలల్లో జరిగిన ఒప్పందాలు, అప్పులపైన, ప్రభుత్వ స్థిరాస్తులపైన, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తున్నామని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఈ విషయాలన్నీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. దున్నపోతు ఈనిందంటే తాడు తెమ్మాన్నాడంటా? ఆలు లేదు చూలు లేదు నల్గొండకు నీరు వచ్చినట్లు అక్కడి రైతులను రెచ్చగొట్టారన్నారు. మూసీ సుందరీకరణకు బీజేపీ వ్యతిరేకం కాదు. అన్ని రకాలుగా సాకారం అందిస్తామన్నారు. మూసీకి రిటైనింగ్ వాల్ కట్టి కృష్ణా, గోదావరి, అనంతగిరిలో పుట్టించి నీరు తీసుకువస్తారా? అని ప్రశ్నించారు. ఈ పనికి ప్రతీఒక్కరూ స్వాగతం పలుకుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సిగ్గులేకుండా రైతులను, ప్రజలను రెచ్చగొట్టే చర్యలకు దిగుతుందన్నారు. ఇంతవరకు డీపీఆర్ , ఆర్థిక ఒప్పందాలు, సరైన ప్రణాళిక లేదన్నారు. ఇళ్లు కూలగొట్టినందుకే బీజేపీ వ్యతిరేకించిందన్నారు. మూసీ ప్రక్షాళనకు కార్యకర్తలంతా కూలీలతోపాటు కలిసిపనిచేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వైఫల్యం, చేతగానీ తనం, దుందుడుకు విధానం ప్రజలు అర్థం చేసుకోరని అనుకుంటే తప్పన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టండి. తెలంగాణ అవతరణకు పార్లమెంట్ లో బీజేపీ కీలక పాత్ర వహించిందన్నారు. గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు సామూహికంగా దోచుకుంటుందన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను ఇద్దరూ కలిసి భ్రష్టు పట్టిందన్నారు. తెలంగాణను రక్షించుకోవాలసిన బాధ్యత ప్రజలపై, బీజేపీపై ఉందన్నారు. ఇందుకోసం బీజేపీ అన్నిరకాల పోరాటాలకు సిద్ధమవుతుందన్నారు. ఆయుష్ మాన్ భారత్, పంటల బీమా లాంటి కేంద్ర పథకాలు ఏ రకంగా అమలు చేయబోతున్నారో? ఆరు గ్యారంటీలు ఏ రకంగా అమలు చేస్తారో? సమగ్రంగా శ్వేతపత్రం ప్రకటించాలని బీజేపీ డిమాండ్ చేస్తుందన్నారు. పదేళ్లు కేసీఆర్ తెలంగాణ కు అన్యాయం జరుగుతుందని మాట్లాడారని అన్నారు. అదే పల్లవిని సీఎం రేవంత్ రెడ్డి ఎత్తుకున్నారని అన్నారు. బీజేపీ వచ్చాక రాష్ట్రాలకు ఇచ్చే నిధుల పద్ధతిని పాటిస్తున్నామని తెలిపారు. రివల్యూషనరీ ఫండ్ ను 32 నుంచి 42 శాతానికి పెంచామన్నారు. సిద్ధిపేట, గజ్వేల్, భూపాలపల్లి, ఆసిఫాబాద్ కు ఎంత ఇచ్చారో? హరీష్ రావు చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. దేశంలోని ఏ రాష్ట్రమైనా కేంద్ర ప్రభుత్వం అదే విధానాన్ని అమలు చేస్తుంది తప్ప ఆ పాలసీని మార్చలేదని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.

## దేశ సంస్కృతికి వేదిక స్వదేశీమేళా




**శాసనసభ / హైదరాబాద్ :** ఆదివారం హైదరాబాద్లోని పీపుల్స్ ప్లాజాలో స్వదేశీ జాగరణ మంచ్, స్వావలంబి భారత్ అభియాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వదేశీమేళాలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అపారమైన చారిత్రక వైభవాన్ని, ఘనమైన సాంస్కృతిక వైరుధ్యాన్ని ఒకే చోట ఏర్పాటు చేయడం వల్ల ప్రజల్లో సుహృద్భావ వాతావరణం పెంపొందడానికి దోహద పడుతుందని పేర్కొన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వివిధ కళావృత్తులు, చేతివృత్తులు ఒకే వేదిక పంచుకోవడం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి పలు స్టాళ్లను సందర్శించి, వివిధ రాష్ట్రాలకు చెందిన వారితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ ప్రాంత కన్వీనర్ హరీశ్బాబు, భారత్ అభియాన్ ప్రాంత కన్వీనర్ జి రమేష్గౌడ్, స్వదేశీ మేళా కన్వీనర్ ఇంద్రసేన్రెడ్డి, స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంత కో కన్వీనర్లు సిద్దుల అశోక్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# 'నా పేరు సూర్య కాదు.. అమ్మ, నాన్నకు స్పెషల్ సిటీ ఇదే'

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం కంగువా ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నారు. ఇటీవల ముంబయి, హైదరాబాద్‌లో ఫుల్ బిజీగా ఈవెంట్స్‌లో పాల్గొన్నారు. శివ దర్శకత్వంలో వస్తోన్న హిస్టారికల్ యాక్షన్ మూవీ కంగువా కోసం ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఉన్నారు. ఇప్పటికే విడుదల తేదీని ప్రకటించిన మేకర్స్.. ప్రమోషన్స్‌తో దూసుకెళ్తున్నారు.తాజాగా ఇవాళ వైజాగ్‌లో కంగువా చిత్రయూనిట్ సభ్యులు ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో హీరో సూర్యతో పాటు డైరెక్టర్ శివ, నిర్మాత కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సూర్య పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. వైజాగ్ సిటీ నా జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకాలను అందించిందని అన్నారు. మా అమ్మ, నాన్నలకు ఎంతో ఇష్టమైన నగరాల్లో వైజాగ్ ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుందన్నారు.హీరో సూర్య మాట్లాడుతూ..'వైజాగ్ సిటీ నాకు చాలా ప్రత్యేకం. అంతేకాదు ఈ రోజు నాకు స్పెషల్ డే. 2015లో సింగం-3 షూటింగ్ కోసం ఇక్కడికి వచ్చా. ఇక్కడ చాలా జ్ఞాపకాలు ఉన్నాయి. దాదాపు 40 ఏళ్ల క్రితం అమ్మ, నాన్న వైజాగ్‌కు వచ్చారు. కానీ ఆ తర్వాత నా సినిమా షూటింగ్స్ అప్పుడు కూడా ఇద్దరు వచ్చేవారు. ఇక్కడ ప్రజల ప్రేమ ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నాతో అన్నారు. నాకు మా అమ్మ, నాన్న పెట్టిన పేరు శరవణన్. సినిమాల్లోకి వచ్చాకే నా పేరు సూర్యగా మారింది. నా పట్ల తల్లిదండ్రుల ప్రేమ ఎప్పటికీ జీవితంలో మర్చిపోలేను. నా పట్ల అభిమానులు చూపిస్తున్న ప్రేమకు ఏదో ఒకటి చేయాలని అనిపిస్తుంది. ప్రతి ఒక్కరూ కంగువా సినిమా చూడాలని కోరుకుంటున్నా' అని అన్నారు. కాగా.. కంగువా చిత్రం వచ్చేనెల 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది.

# పవన్ ఓ మూరుడు, విధ్వంస రాజకీయాలు చేస్తున్నాడు



ఏపీలో తిరుమల లడ్డూ సృష్టించిన వివారం ప్రకాష్ రాజ్ వర్సెస్ పవన్ కళ్యాణ్ వివాదంగా మారింది. మత రాజకీయాల బాటపట్టిన ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై విమర్శలు ఎక్కుపెడుతున్నారు.ఇద్దరూ ఒకరిపై మరొకరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. తాజాగా మరోసారి పవన్ కళ్యాణ్‌పై సంచలన సంచలన వ్యాఖ్యలు చేశారు ప్రకాష్ రాజ్.అధికారంలో ఉండి నిజాలు బయటకు తీసి బాధ్యుల్ని కఠినంగా శిక్షించకుండా తిరుమల లడ్డూ అంశాన్ని ఎందుకు రాజకీయం చేస్తున్నారంటూ ప్రకాష్ రాజ్ మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ అతనికేం సంబంధమన్నారు. తాను ఏ మతాన్ని తక్కువ చేసి మాట్లాడటం లేదని చెప్పారు. ఇక అప్పట్నించి ప్రకాష్ రాజ్ పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేస్తూ ఎక్స్ సాక్షిగా పోస్ట్ చేస్తున్నారు. గెలిచే ముందు ఓ అవత్మారం, గెలిచాక మరో అవతారం, ఏంటీ అవాంతరం, ఎందుక మనకీ అయోమయం..ఏది నిజం జస్ట్ ఆస్కింగ్ అంటూ కామెంట్ చేశారు. అంతటితో ఆగలేదు..ఇటీవళ తమిళనాడులో జరిగిన ఓ పుస్తకావిష్కరణలో ప్రకాష్ రాజ్ మరోసారి పవన్‌ను టార్గెట్ చేస్తూ విమర్శలు ఎక్కుపెట్టారు.ఓ ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సమానత్వం గురించి మాట్లాడుతుంటే మరో ఉప ముఖ్యమంత్రి సనాతన ధర్మం గురించి ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. నేను ప్రశ్నిస్తే భయపడుతున్నారని..తానెప్పటికీ బలహీనవర్గాల తరపున మాట్లాడుతూనే ఉంటానన్నారు. ఓ మీడియా ఛానెల్‌తో కూడా పవన్ వ్యవహారంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ మూర్ఖపు రాజకీయాలు చేస్తున్నాడని, విధ్వంస రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు అతడిని ఎన్నుకున్నది మతపరంగా విడదీసి పాలించేందుకు కాదు కదా అని ప్రశ్నించారు.

# టీ స్టాల్‌లో శ్రీలీల సందడి.. వీడియో వైరల్!

తెలుగులో వరుస సినిమాలతో మెప్పించిన కన్నడ బ్యూటీ శ్రీలీల. గతేడాది భగవంత్ కేసరి, ఆదికేశవ, స్కంద సినిమాలతో మెప్పించింది. ప్రస్తుతం టాలీవుడ్ చిత్రాలతో బిజీగా ఉంది.ఈ ఏడాది గుంటూరు కారంతో అలరించిన ముద్దుగుమ్మ.. నితిన్ సరసన రాబిన్‌హుడ్ చిత్రంలో కనిపించనుంది. అంతేకాకుండా ఉస్తాద్ భగత్ సింగ్‌లోనూ నటిస్తోంది. వీటితో పాటు ఓ బాలీవుడ్ చిత్రానికి ఓకే చెప్పినా భామ.. ఇటీవల ఆ మూవీ నుంచి తప్పుకుంది.ప్రస్తుతం శ్రీలీల తన ఫ్యామిలీతో కలిసి వేకేషన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా తమిళనాడులో అరకులో ఫ్యామిలీతో కలిసి కనిపించింది. తన కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డు పక్కన ఉన్న టీ స్టాల్‌లో కనిపించింది. సామాన్యురాలిగా టీ తాగుతూ సందడి చేసింది. ఆమెను గమనించిన స్థానికులు సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇది చూసిన అభిమానులు శ్రీలీల క్రేజీ హీరోయిన్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.

# నాగ చైతన్య- శోభిత పెళ్లి ముహూర్తం ఫిక్స్! సామ్‌తో ఆ చివరి జ్ఞాపకాన్ని కూడా చెరిపేసిన చైతూ!



అక్కినేని హీరో నాగచైతన్య త్వరలోనే తన జీవితంలో కొత్త ఆధ్యాయానికి శ్రీకారం చుట్టనున్నాడు. సమంతతో విడాకుల అనంతరం హీరోయిన్ శోభిత ధూళిపాళ్ల తో ప్రేమలో పడిన ఈ హ్యాండ్సమ్ హీరో ఈ ఏడాది ఆగస్టులో నిశ్చితార్థం కూడా చేసుకున్నాడు.ఈ ఏడాది డిసెంబర్ లోనే నాగ చైతన్య, శోభితలు మూడు ముళ్ల బంధంలోకి అడుగు పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎంగేజ్ మెంట్ తర్వాత తమ పనుల్లో బిజీ అయిపోయిన ఈ లవ్ బర్డ్స్ తొలిసారిగా జంటగా కనిపించారు. ఇక శోభిత ఇంట్లోనూ పసుపు దంచే కార్యక్రమం కూడా అట్టహాసంగా జరిగింది. దీనికి సంబంధించిన ఫొటోలను కూడా సోషల్ మీడియాలో షేర్ చేసింది శోభిత. దీంతో ఆ ఫోటోలు నెట్టింట బాగా వైరల్‌గా మారాయి. కాగా సామ్ తో విడాకుల అనంతరం ఆమెతో ఉన్న జ్ఞాపకాలను చెరిపేశాడు నాగ చైతన్య. తన సోషల్ మీడియా ఖాతాల్లో సామ్ తో కలిసున్న ఫొటోలన్నింటినీ డిలీట్ చేశాడు. అయితే ఒక్క ఫొటో మాత్రం డిలీట్ చేయకుండా అలాగే వదిలేశాడు. అందులో విడాకులకు సంబంధించిన పోస్ట్ తో పాటు 2018లో మజిలీ కు సంబంధించిన పోస్టర్ కూడా ఉన్నాయి. అంతేకాకుండా సమంతతో కలిసి రేస్ ట్రాక్‌పై తీసిన ఫొటో కూడా ఉంది. దీనికి 'బ్యాక్ త్రో...మిసెస్ అండ్ ది గర్ల్‌ఫ్రెండ్' అని క్యాప్షన్ ఉంది.అయితే తాజాగా ఆ ఫోటోను కూడా నాగ చైతన్య తన ఇన్‌స్టా గ్రామ్ అకౌంట్ నుంచి తొలగించినట్లు తెలుస్తోంది. శోభితతో ఎంగేజ్‌మెంట్ తర్వాత కూడా ఈ ఫొటోను అలాగే ఉంచడంతో సమంత అభిమానులు ఫీలయ్యారు. వెంటనే ఈ ఫొటోను కూడా డిలీట్ చేయాలంటూ చైతన్యను కోరారు. ఈ క్రమంలోనే నాగ చైతన్య సమంత ఫొటోను, పోస్ట్ ను తొలగించినట్లు తెలుస్తోంది.శోభిత ఇంట ప్రీ వెడ్డింగ్ వేడుకలు..ఇక ల విషయానికి వస్తే ప్రస్తుతం తండేల్ చిత్రంలో నటిస్తున్నాడు నాగ చైతన్య. డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో న్యాచురల్ బ్యూటీ సాయి పల్లవి కథానాయికగా నటిస్తోంది. గీతా ఆర్ట్స్ బ్యానర్ ఈ ను భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్ పై అంచనాలను పెంచేశాయి.


# గొప్ప మనసు చాటుకున్న ఉపాసన.. రేణూ దేశాయ్‌కి గిఫ్ట్‌గా అంబులెన్స్.. ఎందుకో తెలుసా?



టాలీవుడ్ ప్రముఖ నటి రేణూదేశాయ్ కు సామాజిక సేవా దృక్పథం ఎక్కువ. అనాథ పిల్లలు, మూగ జీవాల కోసం తన వంతు సహాయం చేస్తుంటుంది. అలాగే తన ఫాలోవర్స్‌ని కూడా ఈ మంచి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సోషల్ మీడియా వేదికగా కోరుతూ ఉంటుంది.తాజాగా రేణూ మరో మంచి పనికి శ్రీకారం చుట్టింది. మూగజీవాల సంరక్షణ కోసం 'శ్రీ ఆద్య యానిమల్ షెల్టర్' అనే ఎన్జీవోను ప్రారంభించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అందరితో పంచుకుంది. కొవిడ్ సమయంలో మూగ జీవాలకు ఏదైనా చేయాలని నాకు అనిపించింది. అందుకే నేను సొంతంగా ఎన్జీవో పెట్టాలని నిర్ణయం తీసుకున్నాను. ఫైనల్‌గా నా




ఎన్జీవోను రిజిస్టర్ చేయించాను. ఇప్పుడు నాకెంతో సంతోషంగా ఉంది. ఇందుకోసం అయ్యే ఖర్చులన్నీ నేనే భరిస్తాను. మూగ జీవాలపై ఇష్టం ఉండి ఆర్థిక సాయం చేయాలనుకునే వారు మా ఎన్జీవోకు విరాళాలు ఇవ్వండి' అని తన ఫాలోవర్లను రిక్వెస్ట్ చేసింది రేణూ దేశాయ్. దీంతో కొద్ది క్షణాల్లోనే ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. మూగ జీవాల సంరక్షణ కోసం రేణు దేశాయ్ చేసిన మంచి పనిపై పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ప్రశంసలు కురిపించారు. అదే సమయంలో జంతు ప్రేమికులు రేణూ దేశాయ్‌కి ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు.ఈ క్రమంలోనే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన రేణూ దేశాయ్ ప్రారంభించిన మంచి పనిలో పాలు పంచుకుంది. రేణూ దేశాయ్ ఎన్జీవోకి తనవంతు సాయం చేసింది. మూగ జీవాల కోసం అంబులెన్స్ కొనుగోలు చేయగా.. దీని కోసం తన వంతు సాయం చేసింది ఉపాసన. రామ్ చరణ్ పెట్ డాగ్ రైమ్ పేరు మీద ఈ సాయం చేసింది. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేసింది రేణూ దేశాయ్. 'అంబులెన్స్ కొనుగోలుకు విరాళం అందించిన రైమీకి ధన్యవాదాలు' అని రాసుకొచ్చింది రేణు. ఈ పోస్టుకు ఉపాసన కొణిదెలను ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఉపాసన మంచితనాన్ని అందరూ కొనియాడుతున్నారు.ఉపాసనకు ధన్యవాదాలు చెప్పిన రేణూ దేశాయ్..



# న్యూజిలాండ్‌తో రెండో వన్డే..భారత్ టార్గెట్ 260



అహ్మదాబాద్: మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రెండో వన్డేలో భారత మహిళల జట్టుతో న్యూజిలాండ్ తలపడుతోంది. తొలి మ్యాచ్‌లో గెలిచిన టీమ్‌ఇండియా.. ఈ మ్యాచ్‌లోనూ విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మొదటి వన్డేకు దూరంగా ఉన్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తిరిగి జట్టులోకి వచ్చింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్.. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 259 పరుగులు చేసింది. ఓపెనర్లు సుజీ బేట్స్ (58బీ 70 బంతుల్లో 8 ఫోర్లు), జార్జియా ప్లిమ్మర్ (41బీ 50 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) శుభారంభం అందించారు.అనంతరం కెప్టెన్ సోఫీ డివైన్ (79బీ 86 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) కీలక ఇన్నింగ్స్ ఆడింది. మ్యాడీ గ్రీన్ (42బీ 41 బంతుల్లో 5 ఫోర్లు) రాణించింది. లారెన్ డౌన్ (3), బ్రూక్ (8), ఇసాబెల్లా (11) త్వరగానే పెవిలియన్ చేరారు. భారత బౌలర్లలో రాధా యాదవ్ 4, దీప్తి శర్మ 2, ప్రియా మిశ్రా, సైమా ఠాకూర్ తలో వికెట్ పడగొట్టారు.

# సెంట్రల్ కాంట్రాక్ట్‌లు ప్రకటించిన పీసీబీ.. షాన్ మసూద్‌కు ప్రమోషన్.. షహీన్ అఫ్రిదికి డిమోషన్



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) 2024-25 అంతర్జాతీయ సీజన్‌కుగాను సెంట్రల్ కాంట్రాక్ట్‌లను ప్రకటించింది. ఈ కాంట్రాక్ట్‌లు ఈ ఏడాది జులై 1 నుంచి అమల్లో ఉంటాయని తెలిపింది. మొత్తం 25 మంది ఆటగాళ్లకు ఈ కాంట్రాక్ట్‌లు పొందగా.. ఐదుగురు యువ ప్లేయర్లు తొలిసారి చోటు దక్కించుకున్నారు. కేటగిరీ 'ఎ'లో స్టార్ ప్లేయర్లు బాబర్ అజామ్,మహ్మద్ రిజ్వాన్‌లను కొనసాగించారు. ఫాస్ట్ బౌలర్ షహీన్ అఫ్రిది కేటగిరీ 'బి'కి డిమోట్ అవ్వగా.. టెస్టు కెప్టెన్ షాన్ మసూద్ కేటగిరీ 'డి' నుంచి 'బి'కి ప్రమోట్ అయ్యాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌కు బాబర్ అజామ్‌ను ఎంపిక చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఫకార్ జమాన్‌కు సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కలేదు. ఎనిమిదేళ్లలో అతడికి సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కకపోవడం ఇదే తొలిసారి. ఇమామ్ ఉల్ హక్, హసన్ అలీ, ఇఫ్తికర్ అహ్మద్, సర్ఫరాజ్ అహ్మద్, ఇహ్సానుల్లా, మహ్మద్ నవాజ్ కూడా సెంట్రల్ కాంట్రాక్ట్‌లు కోల్పోయారు.త్వరలో పాకిస్థాన్ జట్టు.. ఆస్ట్రేలియా, జింబాబ్వే పర్యటనలకు వెళ్లనుంది. ఆతిథ్య జట్లతో మూడేసి వన్డేలు, టీ20లు ఆడనుంది. ఈ సిరీస్‌ల కోసం పాకిస్థాన్ తమ జట్లను ప్రకటించింది. అయితే, కెప్టెన్లుగా ఎవరు వ్యవహరిస్తారనేది ఇంకా వెల్లడించలేదు. జింబాబ్వే టూర్‌కు బాబర్ అజామ్‌ను ఎంపిక చేయలేదు.పాక్ ఆటగాళ్ల సెంట్రల్ కాంట్రాక్ట్‌లు కేటగిరీ 'ఎ':బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్ కేటగిరీ 'బి':నసీమ్ షా, షహీన్ షా అఫ్రిది, షాన్ మసూద్ కేటగిరీ 'సి':అబ్దుల్లా షఫీక్, అబ్రార్ అహ్మద్, హరీస్ రవూఫ్, నోమన్ అలీ, సైమ్ అయూబ్, సాజిద్ ఖాన్, సల్మాన్ అలీ అఘా, సౌద్ షకీల్, షాదాబ్ ఖాన్ కేటగిరీ 'డి': అమీర్ జమాల్, హసీబుల్లా, కమ్రాన్ గులామ్, ఖుర్రం షాజాద్, మీర్ హమ్జా, మహ్మద్ అబ్బాస్ అఫ్రిది, మహ్మద్ అలీ, మహ్మద్ హురైరా, ముహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్, మహ్మద్ వసీమ్ జూనియర్

# సిరీస్ ఓటమికి ప్రధాన కోచ్‌దేనా బాధ్యత? కొట్టిపడేసిన భారత మాజీ క్రికెటర్లు



ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ గంభీర్‌కు స్వదేశంలో తొలి సిరీస్ ఓటమి పెద్ద షాక్. దాదాపు 12 ఏళ్ల తర్వాత టీమ్‌ఇండియా కోల్పోయిన టెస్టు సిరీస్ కూడా ఇదే.న్యూజిలాండ్‌తో సిరీస్‌ను0-2 తేడాతో కోల్పోయిన భారత్ మూడో మ్యాచ్ కోసం సన్నద్ధమవుతోంది. రెండో టెస్టులో స్పిన్ ట్రాక్ సిద్ధం చేసుకొని మరీ ఓడిపోవడం అభిమానులు బాధించింది. స్టార్ ప్లేయర్లు రోహిత్, విరాట్ కోహ్లీ, గిల్ వైఫల్యం కొట్టిచ్చినట్లు కనిపించింది. కోచ్‌గా గంభీర్‌పైనా సోషల్ మీడియాలో విమర్శలు వచ్చాయి. జట్టును నడిపించడంలో సరైన ప్రణాళికలు పాటించడం లేదంటూ కామెంట్లు వచ్చాయి. వీటిపై భారత మాజీ క్రికెటర్లు దినేశ్ కార్తిక్, సంజయ్ మంజ్రేకర్ స్పందించారు. జట్టు ఆటపై కోచ్ ప్రభావం చాలా తక్కువని.. ఆటగాళ్లదే ఎక్కువ బాధ్యత ఉంటుందని వ్యాఖ్యానించారు."కివీస్‌తో సిరీస్ ఓడిపోగానే.. భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌పై నెపం మోపేందుకు చూస్తున్నారు. నేనైతే అలాంటి వ్యాఖ్యలు అస్సలు చేయను. మైదానంలో దిగాక జట్టు ప్రదర్శనపై కోచ్ ప్రభావం చాలా తక్కువ. పుణె టెస్టులోకి యువ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను తీసుకుని మంచి పని చేశారు. కానీ, రెండో ఇన్నింగ్స్‌లో సర్ఫరాజ్ ఖాన్ కంటే ముందు అతడిని పంపడంలో కాస్త తెలివి ప్రదర్శిస్తే బాగుండేది. మిగతా బ్యాటర్లూ దారుణంగా విఫలం కావడంతో ఓటమి తప్పలేదు. దీనికి కోచ్‌ను బాధ్యుడిని చేయడం పొరపాటే. గెలుపోటముల్లో కోచ్ కంటే ప్లేయర్లదే కీలక పాత్ర" అని సంజయ్ వెల్లడించాడు.
సీనియర్లదే బాధ్యత..: డీకే "బ్యాటింగ్‌లో సీనియర్లు చేతులెత్తేశారు. బౌలింగ్‌లో అశ్విన్, రవీంద్ర జడేజా ఇంకాస్త మెరుగ్గా ప్రదర్శన చేస్తే బాగుండేది. కాబట్టి, ఈ ఓటమికి వారే బాధ్యత వహించాలి. దీని నుంచి తప్పించుకోలేరు. జట్టు విజయం సాధించినప్పుడు అభిమానులు సంబరాలు చేసుకోవడం చూస్తుంటాం. స్టార్లకు ప్రశంసలు దక్కుతాయి. ఓడిపోయినప్పుడు కూడా అలానే బాధ్యత స్వీకరించాలి. విమర్శలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. వ్యక్తిగతం వారిని ఈ సిరీస్ ఓటమి గురించి అడిగితే ఏం చెబుతారో చూడాలి. వారికి ఇది బెస్ట్ సిరీస్ మాత్రం కాదని తెలుసు. భారత టెస్టు క్రికెట్ భవిష్యత్తు ఉత్తమంగా ఉండాలంటే మెరుగైన ప్రదర్శన చేయాల్సిందే" అని డీకే తెలిపాడు.

Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
T.Satyanarayana
Cell: 93953 85229
86887 83383
HMDA, DTCP,
Layout Approvals,
Building Permissions,
Construction Drawing,
Estimations,
Valuations
RERA Approvals,
All GHMC Works,
We Undertake Building,
Constructions & Development,
Bank Loans
Building Elevation Designs
hmda GHMC RERA
# K P Towers,Above Telangana State Co-Operative Apex bank,
Brahmanapally road,Ragannaguda,Turkayamjal, Rangareddy-Dist-501510.

తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| సోమవారం 28 అక్టోబర్ - 2024 || పేజీలు : 4

# స్ఫూర్తి

గతవైఫల్యములను జీల్చుతూ
వర్తమానం విద్యుత్ వలె వర్ధిలాలి
ధర్మము మానిన దారి మారు
కర్మవీరులదే జయము నేడు

గట్టి మట్టీ ముద్ద సైతం
గడ్డపార పట్టిన నేలరాలు
ప్రయత్నమనునది మండు అగ్గి
అదీ కొండను సైతం పిండి చేయు

మూర్తి కట్టిన సంకల్పము ముందు
ఎండమావి సైతం నిండు జాబిలిగా మారు
ఆశయం గట్టిదైనా చాలు
కొండ సైతం దిండు గా మారు

ప్రయత్నమొక్కటే పురుష లక్షణం
కాదు సుమ్మీ ! ఓర్పు సహనం
లేనినాడు నేర్పు కూడా
మార్పు చెంది కూడి పోవు

స్ఫూర్తి భావన భువిలోని
ప్రకృతి మార్పుల వలె సహజం
సూర్యుడి అండ వలనే కదా
చంద్రుడు నిండుగా వెలిగేది

నేటి శ్రమ విజేతలు
స్ఫూర్తి ఎత్తిన పతాకలు
వారందరి మనో సూచనలు
కొలువులకు దారీ చూపు రేఖలు

ఎంతటి శాపనుగ్రహ నహల్యనైన
ఎప్పటికైనా రామపాదం సోకకపోదు
భిన్న మనుష్యుల లక్ష్యమొక్కటే
కృషీయొక్కటే మనకు దైవ బంధువు

- డా.ఐ.చిదానందం
చర వాణి
8801444335

# గోవు మాలక్ష్మికి కోటి దండాలు

- గోవులను లక్ష్మీస్వరూపాలుగా ఆరాధించి, గో పంచకాన్ని పవిత్రమైనదిగా భావిస్తారు.
- పూర్వకాలం నుంచి హిందు సాంప్రదాయం లో గో సంరక్షణకు పెద్దపీట
- గోమాత గొప్పతనం గురించి కథనం



**తెలంగాణ శాసనసభ, స్టేట్ నెట్వర్క్ ఇంచార్జ్ అక్టోబర్ 27 :** పూర్వం నృగ మహారాజు అనే గొప్ప దాత ఉండేవాడు. ఆయన ఎన్నో పుణ్యకార్యాలు చేశాడు. నిరంతరం గో దానం చేసేవాడు. నవనీతం వంటి హృదయం ఆయనది. ఎవరికీ ఏ కష్టం కలగకుండా ప్రజలను పాలించేవాడు. ఓ సారి ఆయన వల్ల ఒక చిన్న పొరపాటు జరిగింది. ఒకరికి దానం చేసిన గోవునే మళ్లీ మరో బ్రాహ్మణుడికి దానమిచ్చాడు. 'గోవు నాదంటే నాద'ని ఆ విప్రులిద్దరూ తగవులాడుకున్నారు. చివరికి రాజుగారినే అడుగు దామనుకొని ఇద్దరూ నృగ మహారాజు దగ్గరికి వెళ్లారు. వాళ్ల తగాదా విని రాజు విచారపడ్డాడు. తనవల్ల జరిగిన పొరపాటు తెలుసుకున్నాడు. 'అయ్యా దీన్ని ముందు మీకిచ్చినమాట నిజమే. ఇది మా ఆవులతో కలిసి మేస్తుంటే, మాదేననుకుని గోపాలకులు తీసుకువచ్చారు తెలియక నేను దాన్ని మళ్లీ ఈయనకు దానమిచ్చాను. పొరపాటుకు క్షమించండి. మీకు మంచి గోవులు నూరువేలిస్తాను. ఈ ఆవును ఆయనకు ఇచ్చేయండి' అన్నాడు మొదటి బ్రాహ్మణుడితో. 'మహారాజా! ఇది చాలా శ్రేష్ఠమైన ఆవు. నా కుమారుడు పాల కోసం ఎప్పుడు ఏడిస్తే అప్పుడు పాలు తీసుకోనిస్తుంది. అంత మంచి స్వభావం దీనిది ఈ ఆవు నా ఇంట్లో లక్ష్మిలా ఉంటే నాకు సంతోషం కానీ, నువ్వు కోటి గోవులిచ్చినా తీసుకోను' అని వెళ్లిపోయాడా బ్రాహ్మణుడు. 'అయ్యా మీరు కోరినన్ని రత్నాలూ, మణులూ, గోవులూ ఇస్తాను. ఈ ఆవును ఆయనకు ఇవ్వండి' అని మహారాజు రెండో వ్యక్తిని వేడుకున్నాడు. 'ఈ ఆవు తప్ప నాకు నీ రాజ్యమంతా ధారపోసినా అక్కర్లేదు' అని మొండిగా ఆ ఆవును తీసుకొని వెళ్లిపోయాడతను. కొన్నాళ్లకు నృగ మహారాజు కాలం చేశాడు. యమ భటులు యమధర్మరాజు దగ్గరికి తీసుకువెళ్లారు. 'మహారాజా! ఎన్నో పుణ్యకార్యాలు చేశావు. కానీ ఒకరికిచ్చిన గోవునే మరొకరికి దానం ఇచ్చి పొరపాటు చేశావు. విప్రుని మనసు కలతపెట్టావు. అందుకే కొంత పాపం సంప్రాప్తించింది. ముందు పాపం అనుభవిస్తావా, పుణ్యం అనుభవిస్తావా అని యముడు ప్రశ్నించాడు. 'పాపమే అనుభవిస్తాను' అన్నాడు రాజు. వెంటనే తలకిందులుగా భూమ్మీద పడ్డాడు. పడుతూ పడుతూ ఉండగా 'విచారించకు. కొన్నాళ్లయ్యాక వాసుదేవుడు వచ్చి నిన్ను ఉద్ధరిస్తాడు. అప్పుడు నీకు శాశ్వత సౌఖ్యం కలుగుతుంది' అన్నాడు యమ ధర్మరాజు.నృగుడు భూమ్మీద తొండ రూపంలో తిరగసాగాడు. చాలా రోజులు గడిచాక ఒకనాడు విధి వశాత్తు ఒక నూతిలో చేరాడు.



ఆ నూతిలోకి వచ్చిన మరు క్షణంలోనే అతని శరీరం విపరీతంగా పెరిగిపోయింది. యమ ధర్మరాజు అనుగ్రహం వల్ల అతనికి పూర్వజన్మ స్మృతి ఉన్నది. తనను చూసుకొని తానే ఆశ్చర్యపడ్డాడు. బావి దగ్గరికి వచ్చిన ప్రజలు ఆ తొండను చూసి, 'ఇది ఇందులో ఉంటే నీళ్లు పాడైపోతాయి' అనుకొని పెద్ద పెద్ద తాళ్లు తెచ్చి దానికి కట్టి పైకి లాగబోయారు. కానీ అది కదిల్తేగా! వాళ్లకు భయం,



ఆశ్చర్యం కలిగాయి. గబ గబా వెళ్లి సంగతంతా కృష్ణ భగవానుడితో చెప్పారు. ఆయన వెంటనే ఆ బావి దగ్గరికి వచ్చి తొండను బయటికి తీశాడు. అప్పుడు నృగుడు దివ్యరూపం ధరించి ఉత్తమ లోకాలకు వెళ్లిపోయాడు. 'కృష్ణ స్పర్శ వల్ల నృగుడికి ఉత్తమగతి కలిగినట్టే, సజ్జన సాంగత్యం వల్ల సర్వసుఖాలు కలుగుతాయి' అని మాంధాతృడికి బృహస్పతి చెప్పినట్టు మహాభారతంలో ఉన్నది.దేవతలకు అమృతాన్ని ఆహారంగా ఇచ్చాడు బ్రహ్మ. ఆ అమృత పరిమళం నుంచి సురభి అనే ఆవు పుట్టింది. దాని సంతానం సౌరభేయులు. ఆ ఆవులన్నీ ఒకనాడు హిమవత్పర్వతం మీద సంచరిస్తూ ఉండగా, ఒక దూడ తల్లి దగ్గరికి వెళ్లి పాలు తాగడం మొదలుపెట్టింది. అప్పుడా పాలనురుగు గాలికి చెదిరి అక్కడే తపస్సు చేసుకుంటున్న ఈశ్వరుడి శిరస్సు మీద పడింది. ఆయన కోపగించుకొని మూడోకన్ను తెరిచాడు. ఆ కంటి మంటల వేడి సోకి ఆ ఆవుల శరీరాలకు కపిల వర్ణం వచ్చింది. దాంతో అవన్నీ భయపడి అక్కడి నుంచి పారిపోయాయి. అప్పుడు బ్రహ్మ పరమేశ్వరుణ్ని ప్రార్థించి ప్రసన్నుణ్ని చేశాడు. ఒక మంచి ఎద్దును కానుకగా ఇచ్చాడు. అప్పటినుంచీ ధూర్జటికి నంది వాహనమైంది. శివుడి ధ్వజం మీద కూడా వృషభ చిహ్నం ఉ ంటుంది. శివుడు ప్రసన్నుడు కావడంతో ఆవులన్నీ మళ్లీ ఆ పర్వతం మీదికి వచ్చాయి. వాటిని చూసి అవి సర్వత్రా సంచరించగలవిగానూ, మిగిలిన గోవుల కంటే కపిల గోవులకు ఉత్తమత్వం కలిగేటట్టుగాను వరమిచ్చాడు శివుడు. నేటికీ గోవులను లక్ష్మీ స్వరూపాలుగా ఆరాధించటం, గో పంచకాన్ని పవిత్రమైనదిగా భావించటం జరుగుతున్నది. భోజనం చేసేముందు గోవులకు గుప్పెడు పచ్చిక వేస్తే కొండంత పుణ్యమని మనవాళ్లు భావిస్తారు. గోవు వల్ల ఎన్నో లాభాలు కనుక శ్రీకృష్ణ పరమాత్ముడు అంతటివాడే గోవులను సంరక్షించాడంటే గోమాత గొప్పతనం ఏంటో మనం తెలుసుకుని మచ్చిక చేయాలి.

శాసనసభ
సోమవారం 28 అక్టోబర్ - 2024

## ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనం విజయవంతం చేయాలి : నేరెళ్ల లింగయన్





**చండూర్ అక్టోబర్ 27 (శాసనసభ న్యూస్) :** ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భవించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా నవంబర్ 3న ఆదిభట్లలో నిర్వహిస్తున్న మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ధర్మసమాజ్ పార్టీ చండూరు మండల అధ్యక్షులు నేరెళ్ల లింగయన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధోనిపాముల, తుమ్మలపల్లి గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నాయకులు రాజేష్, సుమన్, వెంకటేష్, ప్రశాంత్, రాజకుమార్, నర్సింహా, రవి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## చండూర్ లో అత్యధిక సభ్యత్వాలు చేసినందుకు బిజెపి పట్టణ అధ్యక్షుడికి ఘన సన్మానం



**చండూర్ అక్టోబర్ 27(శాసనసభ న్యూస్ ) :** చండూరు మున్సిపల్ పట్టణంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదుకు ఇచ్చిన రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నూటికి నూరు శాతం సభ్యత్వం పూర్తి చేసినందుకు గాను ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి చండూరు బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ను చండూరు బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం క్రియశిలక, సాధారణ సభ్యత్వ నమోదు ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపల్, స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి బిజెపి జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒబిసి అధికార ప్రతినిధి కోమటి వీరేశం,చండూరు మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, తడకమల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి పర్సనబోయిన శ్రీను,ఎస్సీ మూర్చ మున్సిపల్ అధ్యక్షుడు ఇరిగి కుమార్, రామ్ శెట్టి కిరణ్, చిట్టి పూలు వెంకటేశం, బోయపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లి అనిల్ మృతి బాధాకరం మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ అక్టోబర్ 27 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** దేవరకొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన పిల్లి అనిల్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం దేవరకొండ మండలం ముదిగొండ గ్రామంలో అనిల్ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం అనిల్ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అనిల్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనిల్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు TVN రెడ్డి, జైహింద్,అల్వాల్ రెడ్డి,వద్ధ్య బాలు,రమావత్ తులిసిరామ్,ముడిగా జంగయ్య పొలగొని శ్రీను, వడ్డేపల్లి వేంకట్ రెడ్డి,ముంత దశరదం, సత్తయ్య, శ్రీను,నగేష్,విజయ్, ఏక్రబ్ర చారి,కృష్ణయ్య, బాలు చంద్ర, కనకటి వెంకటయ్య, తూర్పు వెంకటయ్య,తదితరులు ఉన్నారు.

## చలో నాగర్కర్నూల్ మాలల ఆత్మగౌరవ సభకు తరలిన మాల మహానాడు నాయకులు



**దేవరకొండ అక్టోబర్ 27 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** దేవరకొండ నియోజకవర్గం నుండి నాగర్కర్నూల్ లో ఆదివారం జరిగే మాలల ఆత్మగౌరవ సభకు అధిక సంఖ్యలో మాలలు బయలుదేరి వెళ్లారు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక దేవరకొండ నియోజకవర్గం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ బోయినీ చంద్రమౌళి మాట్లాడుతూ.. ఆగస్టు ఒకటో తారీఖు నాడు సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకోవడానికి రాష్ట్రాలకు హక్కులు కల్పించడానికి నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాల సంఘాలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి మాల సంఘాల జేఏసీగా ఏర్పాటు చేసుకుని ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా బస్సు యాత్రను చేపట్టి మాలలు చైతన్యవంతం చేస్తూ మొదటగా జిల్లాల వారీగా సభలు నిర్వహిస్తూ అందులో భాగంగా నాగర్కర్నూల్ జిల్లాలో జరిగే మాలల ఆత్మగౌరవ సభకు దేవరకొండ నియోజకవర్గం నుండి బయలుదేరామన్నారు ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ సి వర్గీకరణ అమలు చేస్తున్న ఆ ప్రభుత్వాలను నిరసిస్తూ పివి రావు ఉన్నత ఉద్యోగానికి రాజీనామా చేసి మాల మహానాడు ఆవిర్భవించింది తద్వారా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టి వేసే దాకా పోరాటం చేసే విధానాన్ని గుర్తు చేశారు ఈనాటి ప్రభుత్వాలు విభజించే పాలించాలని నినాదం చేత మాల మాదిగల మధ్యలో విభేదాలను సృష్టించి అధికారంలో కొనసాగడానికి ఆతిపత్య కులాల వారు చేస్తున్న మోసాలను ఎండగడుతూ మాలలు చైతన్యవంతం చేసి నవంబర్ 24న హైదరాబాదులో జరిగే మాలలో సింహగర్జన దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం మాలల వైపు చూసే విధంగా సభను నిర్వహిస్తామన్నారు అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు బహుజన రాజ్యాధికారం దిశగా అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు ఇప్పుడున్న జనాభా తమాషా ప్రకారం ఎస్సీలకు 15% రిజర్వేషన్లు 30 శాతానికి పెంచాలని ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర వైస్ చైర్మన్ తాళ్లపల్లి రవి డాక్టర్ రాజారావు మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు ఏకుల సురేష్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు చేపూరి చెన్నయ్య వెంకటయ్య పర్వతాలు అన్ని మల్ల సురేష్ మల్లేష్ మురళి అనిల్ కుమార్ మారయ్య కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మెగాహెల్త్ క్యాంపును ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 27 :** చింతపల్లి మండల కేంద్రంలో వనస్థలిపురం ప్రసిద హాస్పిటల్ సారథ్యంలో మెగా హెల్త్ క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ .అనంతరం ఎమ్మెల్యేను మెగాహెల్త్ క్యాంప్ వారు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వృద్ధులు, వికలాంగులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలని అన్నారు. అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గం లోని అన్ని మండలాలలో ఈ మెగా క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రసిద హాస్పిటల్ చైర్మన్ ను కోరారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారు మెగా హెల్త్ క్యాంపులో వివిధ రకాల టెస్టులు చేయించుకుని మందులు తీసుకున్నారని క్యాంప్ నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మాజి జెడ్పిటిసి హరి నాయక్, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్,మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, గోవింద్ గిరి, క్యాంప్ బృందం,యువజన విభాగ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 27 :** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో మినీ కూరగాయల మార్కెట్ ఏర్పాటు కోసం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం సమర్పించిన మంచాల మండల వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ వేదిరె హన్మమంత్ రెడ్డి, డైరెక్టర్లు మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వింజమూరి రాంరెడ్డి ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఏర్పాట్ల పై ఎమ్మెల్యే తో చర్చించిన నాయకులు. మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఉన్న సహకార బ్యాంక్ ఖాళీ స్థలంలో రైతుల కోసం మిని కూరగాయాల మార్కెట్ ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని మంచాల మండలం సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి నివాసంలో వెళ్లి డైరెక్టర్లతో కలిసి ఎమ్మెల్యేకు వినతి పత్రం అంద జేసిన చైర్మన్. అనంతరం ఆరుట్ల గ్రామంలో కార్తీక పౌర్ణమి రోజు నుండి జరిగే బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఏర్పాట్ల పై నాయకులతో చర్చించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. వెంటనే స్పందించి మంచాల మండలం ఎంపీడివో బాల శంకర్ కు ఎమ్మెల్యేలు ఫోన్ చేసి బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. అలాగే ఆరుట్ల గ్రామంలో మిని కూరగాయల మార్కెట్ ఏర్పాటు కోసం నిధుల మంజూరు కోసం జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి ఆరుట్ల గ్రామంలో మిని కూరగాయల మార్కెట్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు డైరెక్టర్,వింజమూరి రాంరెడ్డి, సహకార బ్యాంక్ డైరెక్టర్ జనిగే వెంకటేష్ యాదవ్, మంచాల మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శేఖర్. తదితరులు పాల్గొన్నారు.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 27** అఖిల భారత యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గంగల వెంకటయ్య ను చింతపల్లి గ్రామ శ్రీకృష్ణ యాదవ సంఘం ఆదివారం ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో స్థానిక చింతపల్లి యాదవ సంఘం అధ్యక్షులు నేతళ్ళ సైదేశ్వర్ యాదవ్, బిమనమోని యాదయ్య,శివర్ల రమేష్ యాదవ్,చీమల.వెంకటేష్ యాదవ్,పిల్లి మల్లేష్, కడారి అనిల్ యాదవ్,శివార్ల నగేశ్, ఇడమోని శ్రీకాంత్ యాదవ్,కె. రవి యాదవ్,జానిగల నాగరాజు యాదవ్ ఈ.సోమేష్ యాదవ్,కె. నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగని 'పోలీసు' పోరు

## రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు



**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** రాష్ట్రంలో 'ఒకే పోలీస్' విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆదివారం వివిధ బెటాలియన్ పోలీసులతో పాటు వారి కుటుంబసభ్యులు, చిన్నారులు నిరసనలు చేపట్టారు. సస్పెండ్ చేసిన 39 మంది సిబ్బందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ ఎత్తివేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 17వ బెటాలియన్ పోలీసులు ఆందోళన చేపట్టారు. లేనిపక్షంలో తమను కూడా సస్పెండ్ చేయాలని ధర్నా చేశారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పోలీసు వ్యవస్థను ఇక్కడ కూడా అమలు చేయాలని కోరడం తప్పా అని ఆవేదన వ్యక్తం చేశారు.

మంచిర్యాల జిల్లా గుడిపేట 13వ బెటాలియన్‌లోని నలుగురు కానిస్టేబుళ్లు, ఒక హెడ్ కానిస్టేబుల్‌పై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కమాండెంట్ రాములుకు వినతిపత్రం అందించారు. తమిళనాడు, కర్ణాటకలో ఉన్న పోలీస్ విధానాన్ని అమలు చేయాలని వరంగల్ 4వ బెటాలియన్ సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రధాన ద్వారం ముందు బైఠాయించి ధర్నా చేశారు. 'టీజీఎస్పీ వద్దురా... ఏక్ పోలీసు ముద్దురా' అంటూ ఆదివారం రాత్రి నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి 7వ బెటాలియన్ కానిస్టేబుళ్లు కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. నల్లగొండలోని అన్నెపర్తిలో గల 12వ బెటాలియన్ పోలీసుల నిరసనలు నాలుగో రోజూ కొనసాగాయి. బెటాలియన్ ప్రధాన ద్వారం వద్ద పోలీసులు, కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్ విగ్రహం ముందు 3వ బెటాలియన్ కానిస్టేబుళ్లు కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. సోమవారం కూడా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టనున్నట్లు టీజీఎస్పీ సిబ్బంది తెలిపారు. కాగా, యూనిఫామ్‌తో నిరసనలో పాల్గొన్న పోలీసులపై రాష్ట్ర పోలీసు యంత్రాంగం చర్యలకు పూనుకుంది. శనివారం 39 మందిని సస్పెండ్ చేసింది. కాగా, బెటాలియన్ కానిస్టేబుళ్లపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డీజీపీ జితేందర్‌ను మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదివారం ఎక్స్ వేదికగా కోరారు. ఇప్పటికే ఉన్న నిబంధనలను ప్రభుత్వం ఆకస్మికంగా సవరించడం, తెలంగాణ స్పెషల్ పోలీసుల అభ్యర్థనలు పరిగణనలోకి తీసుకోకపోవడం తగదన్నారు. మానవతా దృక్పథంతో వారి సస్పెన్షన్‌ను ఉపసంహరిచుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పోలీసు కుటుంబాలు రోడ్డెక్కడం చరిత్రలో మొదటిసారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. టీజీఎస్పీ కానిస్టేబుళ్ల పనిభారాన్ని పెంచుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్ చేశారు. నేడు మంత్రి కోమటిరెడ్డి దృష్టికి సమస్యలు? నల్లగొండలోని 12వ బెటాలియన్ పక్కనే ఉన్న మహాత్మగాంధీ వర్సిటీ ప్రధాన క్యాంప్‌సకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం రానున్నారు. ఈ నేపథ్యంలో పోలీసు కుటుంబాలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# బోనకల్‌లో యాచకుడికి ఐపీ నోటీసు

### - 50 వేలు అప్పు ఇవ్వగా.. దివాలా పిటిషన్ వేసిన వ్యాపారి

### - లబోదిబోమంటున్న యాచకుడి కుటుంబం



**ఖమ్మం జిల్లా / శాసనసభ ప్రతినిధి :** బోనకల్‌లో గుడి ముందు భిక్షాటన చేసుకునే ఓ యాచకుడికి ఐపీ (దివాలా దరఖాస్తు) నోటీసు రావడం చర్చనీయాంశమైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లాల అశోక్ దంపతులు బోనకల్‌లోని సాయిబాబా ఆలయం వద్ద బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇంటర్ చదువుతున్న కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తె ఓణీల కార్యక్రమం సందర్భంగా ఆలయ నిర్వాహకులు కొంత డబ్బు ఇచ్చారు. దాన్ని భిక్షాటన చేసి దాచుకున్న డబ్బుతో కలిపితే మొత్తం రూ. 50 వేలు అయింది. అశోక్ టిఫిన్ కోసం స్థానికంగా ఉన్న ఓ హోటల్‌కు వెళుతుంటాడు. ఈ క్రమంలో తనకు అత్యవసరంగా రూ. 50 వేలు కావాలని హోటల్ యజమాని నర్సింహరావు కోరగా.. అశోక్ ఇచ్చాడు. ఈ మేరకు ఆయన ప్రామిసరీ నోటు కూడా రాసిచ్చాడు. అయితే సదరు వ్యాపారి నర్సిహారావు వ్యాపారంలో నష్టాలపాలయ్యానంటూ రూ. 2.75కోట్లకు ఐపీ దాఖలు చేశాడు. అందులో భాగంగా అశోక్‌కు కూడా ఐపీ నోటీసు వచ్చింది. ఇక తనకు డబ్బులు వచ్చే పరిస్థితి లేదని, తన కుమార్తె భవిష్యత్ ఏంటని అతను ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## వధూవరులను ఆశీర్వదించిన చండూర్ మున్సిపల్ చైర్ పర్సన్



**చండూర్ అక్టోబర్ 27(శాసనసభ న్యూస్) :** ఉడతలపల్లి వీజీఎల్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం చండూర్ మున్సిపాలిటీ కి చెందిన చెన్నగాని రమేష్, కేదేశ్వరి కుమార్తె & పాలకూరి రాములు కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన చండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న తో బోయపల్లి శేఖర్ , గండూరి నగేష్ , కారింగు యాదయ్య, బోడ శ్రీను, సంగెపు శ్రీను, బొమ్మకంటి మల్లేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



**యాచారం, శాసనసభ న్యూస్ అక్టోబర్ 27 :** కామ్రేడ్ పాషా, నరహరి 35వ వర్ధంతి సందర్భంగా మంతన్ గౌరెల్లి గ్రామంలో కామ్రేడ్ మహబూబ్ పాషా నరహరి చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులర్పించి సిపిఎం నాయకులు.

## రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ కోసం కృషి



**నాగర్ కర్నూల / శాసనసభ ప్రతినిధి అక్టోబర్ 27 :** నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి – ఆమనగల్, కడ్తాల్ మండలాల్లో మల్లు రవికి ఘన స్వాగతం నవతెలంగాణ – ఆమనగల్ తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ కోసం తన వంతు కృషి చేస్తానని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు.కేంద్ర స్కిల్ డెవలప్మెంట్ మంత్రిత్వ శాఖ కమిటీ సభ్యులుగా నియమితులై మొదటి సారి శనివారం ఆమనగల్ కడ్తాల్ మండలాలకు విచ్చేసిన ఎంపీ మల్లు రవితో పాటు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు స్థానిక కాంగ్రెస్ నాయకులు పూలమాలలు శాలువాలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలనకు పెద్దపీట వేస్తుందని అన్నారు. తన పర్యటనలో భాగంగా ఎంపీ స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, ఖలీల్, మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, సబావత్ బిచ్యా నాయక్, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, రాంచందర్ నాయక్, మాజీ అధ్యక్షులు మండ్లి రాములు, సీనియర్ నాయకులు గూడూరు భాస్కర్ రెడ్డి, లక్ష్మయ్య, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాలే మల్లయ్య, రవీందర్ నాయక్, మల్లేష్ గౌడ్, లక్పతి నాయక్, అలీం, ఫరీద్, ప్రసాద్, ఇమ్రాన్ బాబా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అఖిల భారత యాదవ సంఘం

# మహాసభ సన్నాహక సమావేశం

- పలువురు యాదవ సంఘం పెద్దలు యాదవసంస్కృతిపై వివరణ.
- శ్రీకృష్ణ పరమాత్మ వారసులం నీతి నియమాలు కలిగిన యాదవులం.
- చింతపల్లి మండల యాదవ సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- భారీగా హాజరై సమావేశ ప్రాంగణం వరకు ర్యాలీ.









**చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 27 :** భారతదేశంలో వ్యవసాయం పశుపోషణ, మేకలు, గొర్రెలు మచ్చిక చేసి సంరక్షించే గొప్ప ఘనత కలవారు యాదవ కులం. వీరు క్షత్రియులు రాజ్యాలను పరిపాలిస్తూనే మరొకవైపు రాజ్యంలోని పశువులను సంరక్షించే గొప్ప చరిత్ర గలవారు యాదవులకు భూమి భయపడుతుంది భారతదేశంలోని అతిపెద్ద సామాజిక వర్గం యాదవులు పశువులు, మేకలు, గొర్రెలు, మచ్చిక చేసి పాల విక్రయం వీరి ప్రధాన ఆదాయం. ఇంత ఘన చరిత్ర ఉన్న యాదవ కులస్తులు నేడు సంఘంలో శాసించే స్థాయిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో అఖిలభారత యాదవ మహాసభ సన్నాహక సమావేశం చింతపల్లి సాయి సుమంగళి గార్డెన్స్ లో ఆదివారం నిర్వహించారు. చింతపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ర్యాలీగా యాదవ సోదరులు సాయి సన్నిధికి ఎదురుగా ఉన్న సాయి సుమంగళి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల యాదవ నూతన సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా దాసరి నిరంజన్ యాదవ్ ను ఎకగ్రీవంగా ఎన్నిక చేసి నియామక పత్రం అందజేసిన నల్గొండ జిల్లా యాదవ సంఘ అధ్యక్షులు ముచ్చర్ల ఎడుకొండల్ యాదవ్. యాదవ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ సమావేశంలో మాట్లాడుతూ యాదవుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని, బీసీ కులగణన నిర్వహించిన అనంతరం గ్రామపంచాయతీ ఎన్నికలలో యాదవ సోదరులందరూ సర్పంచుల పోటీల్లో పాల్గొనాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరికీ అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండల్ మాట్లాడుతూ యాదవ సంఘం సోదరులు ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించి అన్ని రంగాలలో రాణించాలని, యాదవ సంఘం అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు. శ్రీకృష్ణుడి వారసులమైన మనం గొప్ప సంస్కృతి సాంప్రదాయాలకు ఆలవాలమని నాగరికత తెలియజేసిందే యాదవ కులమని ఆయన అన్నారు. సన్నాహక సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి యాదవ సోదరులు భారీగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో యాదవ సంఘ జాతీయ అధ్యక్షులు రమేష్ యాదవ్,జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఎడుకొండల్ యాదవ్,కడారి అంజయ్య,ముత్యాల సర్వయ్య,సోమబోయిన సుధాకర్ యాదవ్,లోడంగి గోవర్ధన్ యాదవ్,జంగిటి నర్సింహ్మ యాదవ్, దాసరి శ్రీనివాస్ యాదవ్, మేకల శ్రీనివాస్ యాదవ్, పల్లా వెంకటయ్య,శివర్ల రమేష్ యాదవ్,మర్ల వెంకటయ్య యాదవ్,గునమోని కొండల్ యాదవ్,దాసరి రాజు యాదవ్,బైకని రాములు,వడ్లకొండ యాదయ్య యదవ్ ,వడ్లకొండ రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం యాదవ సోదరులందరిని సన్నాహక సమావేశంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో చింతపల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, చింతపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులుగా దాసరి నిరంజన్ యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షులు గునమోని కొండల్ యాదవ్,ఉపాధ్యక్షులు మెండే వెంకటయ్య,వరాల రంగయ్య,నెరటి వెంకటయ్య,శివర్ల కృష్ణ యాదవ్,మూడిగ మల్లేశ్, జబ్బు లింగం, ప్రధానకార్యదర్శి గంగల వెంకటయ్య,కార్యదర్శి మర్ల నందయ్య,గొడుగు శ్రీనివాస్ యాదవ్ ,ప్రచార కార్యదర్శి నక్కనమోని పరమేష్,కోశాధికారి మర్ల వెంకటయ్య,కార్యదర్శి,నాదిరి శ్రీశైలం,గడుదుల యాదయ్య,దుదిమెట్ల అంజయ్య,అన్నిగ్రామాల యాదవ సంఘ నాయకులు తదితరులు సనహాసమా సన్నాహక సమావేశానికి హాజరై విజయవంతం చేశారు.